NEET - 2026
అన్ని కేటగిరీలలో
10 లోపు 7 ర్యాంకులు
100 లోపు 45 ర్యాంకులు
1000 లోపు 163 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

నారాయణ విద్యార్థుల్లో 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ !
NEET - 2026
AIR 1 ARYAN GUPTA App. No. 260410023990 (CIP)
AIR 9 GAURAV SINGH App. No. 260410079810 (nPrep)

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

nLearn®
Online learning app

NEET 2026లో
తెలుగు రాష్ట్రాల నుండి 2135 వరకు డాక్టర్లను సృష్టించి

నారాయణ విద్యార్థులలో 33% మంది డాక్టర్లని దేశానికి
ప్రతి ముగ్గురిలో ఒకరిని డాక్టర్‌ని చేసి అందిస్తున్న నారాయణ

ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో




ARYAN GUPTA
App. No. 260410023990
(CIP)

RANVEER KUMAR
App. No. 260410035204
nPrep (Gen EWS)

ADITYA SHARMA
App. No. 260410342685
nPrep (Gen EWS)

GAURAV SINGH
App. No. 260410079810
nPrep

ANUSHKA CHOUDHARY
App. No. 260410021314
nPrep (OBC-NCL)

ఓపెన్ కేటగిరీలో

ఆల్ ఇండియా టాప్ 10లో 2 ర్యాంకులు

ఆల్ ఇండియా టాప్ 50లో 10 ర్యాంకులు

ఆల్ ఇండియా టాప్ 100లో 18 ర్యాంకులు

nPrep : Narayana Digital Learning Programme
CIP : Coaching Integration Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

## NEET 2026 ఓపెన్ కేటగిరీలో 500 లోపు టాప్ ర్యాంకులు

AIR 15 Krish Gupta App. No. 260411104787 nPrep
AIR 16 Kartik Chaudhary App. No. 260410189559 nPrep
AIR 22 Harshil Gupta App.No. 260410024522 nPrep
AIR 30 Akshit K. Gaur App.No. 260410850821 nPrep
AIR 31 Prakhar Bansal App.No. 260410156444 nPrep
AIR 35 Sabyasachi Laskar App.No. 260410945197 nPrep
AIR 39 Ranveer Kumar App.No. 260410035204 nPrep
AIR 50 Arnav Jindal App.No. 260410211081 nPrep
AIR 56 Bhavika Gupta App.No. 260410343476 nPrep
AIR 58 Anushka Choudhary App.No. 260410021314 nPrep
AIR 71 Bhavyaa Gunwal App.No. 260410001881 Classroom
AIR 72 Krish Chauhan App.No. 260410298589 nPrep
AIR 76 Aditya Sharma App.No. 260410342685 nPrep
AIR 78 Thanth K Vijaybhai App.No. 260410543156 nPrep
AIR 79 Divit Jain App.No. 260410146253 nPrep
AIR 97 Vinayak Garg App.No. 260410140823 nPrep
AIR 125 Srinivasa Reddy. V App.No. 260410246065 Classroom
AIR 142 Chaithra Y App.No. 260410013102 Classroom
AIR 145 Nidhi Yadav. App.No. 260410255961 Classroom
AIR 150 N Sai Shravya App.No. 260411027019 Classroom
AIR 188 R Jaswanth Ram. App.No. 260410271452 Classroom
AIR 194 Lohith Kumar. Y App.No. 260410511141 Classroom
AIR 199 M B Vardhan Reddy. App.No. 260410262142 Classroom
AIR 219 Shreya Kale. App.No. 260410028123 Classroom
AIR 237 Tanush V App.No. 260410280979 Classroom
AIR 238 Eashan Jagdeep D App.No. 260410100984 Classroom
AIR 258 Nishita App.No. 260410340507 Classroom
AIR 316 S Rohith Raju. D App.No. 260410723484 Classroom
AIR 347 Vaibhav Jindal App.No. 260411216433 nPrep
AIR 357 Saisha Jain. App.No. 260410096340 Classroom
AIR 371 Prashil Makwana. App.No. 260410346182 Classroom
AIR 434 Guru Bala Akhil. A App.No. 260411007179 Classroom
AIR 486 M Yashika. App.No. 260410226839 Classroom

### NEET LONG TERM 2026-27 MERIT CONCESSION

| MARKS IN NEET-2026 | % ON CONCESSIONS | MARKS IN NEET-2026 | % ON CONCESSIONS |
|---|---|---|---|
| >370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 10లో 7 ర్యాంకులు

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 100లో 45 ర్యాంకులు

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 1000లో 163 ర్యాంకులు

Disclaimer: Some students are featured more than once for securing both Open Category and Category ranks.

nConnect
Tech-enabled performance tracking

NEET LONGTERM 1st BATCH STARTS FROM 20-07-2026

#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
www.narayanagroup.com

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

nLearn® Online learning app

# NEET-2026 ఫలితాల్లో 600 ఆపైన మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు




MARKS: 715, 705, 705, 705, 700, 700, 700, 700, 700, 695, 695, 695, 695, 695, 695, 695, 695, 690, 690, 688, 688, 687, 685, 685, 685, 683, 681, 681, 681, 680, 676, 675, 672, 670, 669, 668, 667, 667, 666, 666, 665, 665, 665, 662, 661, 659, 658, 657, 657, 656, 654, 653, 652, 650, 650, 650, 648, 648, 647, 646, 646, 646, 646, 646, 646, 644, 643, 643, 643, 642, 642, 642, 641, 640, 640, 640, 639, 639, 638, 638, 637, 637, 637, 637, 637, 637, 637, 636, 636, 636, 635, 634, 633, 633, 632, 632, 632, 631, 630, 629, 629, 629, 628, 628, 627, 627, 627, 626, 626, 625, 625, 625, 625, 625, 624, 624, 624, 624, 622, 622, 622, 622, 622, 622, 622, 622, 621, 621, 621, 621, 621, 620, 619, 619, 619, 619, 618, 618, 618, 618, 618, 617, 617, 617, 617, 616, 615, 615, 615, 615, 614, 614, 614, 614, 613, 612, 612, 611, 611, 611, 610, 610, 610, 610, 610, 610, 609, 609, 609, 609, 608, 607, 607, 607, 605, 605, 604, 604, 604, 604, 604, 604, 604, 604, 604, 603, 603 (BHOOMI ANUPAM JADHAO), 603 (NICHENAMATLA SAI NIKHIL), 602 (ANANYA S.), 602 (AISHWARYA D P), 601 (YASHAS H.N.), 601 (M LALITHA SRI AKSHAYA), 601, 600, 600, 600, 600, 600

And Many More...

CIP : Coaching Integration Programme

nPrep : Narayana Digital Learning Programme

## EXTRAORDINARY PERFORMANCE FROM LONG TERM - VAIDYA 2025-26

| STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF | STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF |
|---|---|---|---|---|---|---|---|
| SHRIPARNA KADAM | 130 | 527 | 397 | UTTAKALLA SIRISHA | 242 | 521 | 279 |
| BHUKYA VASINI | 144 | 474 | 330 | ABDULLA SHAIK | 194 | 473 | 279 |
| JALTHARU PRANITHA | 145 | 473 | 328 | BATTULA MADHURI CH | 180 | 452 | 272 |
| KANUMURI VARUN TEJA | 143 | 465 | 322 | LIKHITHA SREE K | 214 | 485 | 271 |
| AKSHITHA | 143 | 459 | 316 | CHITTEM VENNELA | 162 | 433 | 271 |
| SINGANAMALA HARISH | 113 | 422 | 309 | G H RAMASWAMY NAI | 165 | 435 | 270 |
| SINDHU DORNADHULA | 158 | 465 | 307 | KOLEPAKA SMITHA | 155 | 424 | 269 |
| SOWMYA SREE PRATHAKOTA | 120 | 417 | 297 | SIVAKARTHIKEYAN I | 222 | 487 | 265 |
| YUVASRI V | 134 | 426 | 292 | MANNE DHANALAKSHMI | 162 | 425 | 263 |
| KARTHIK M | 154 | 444 | 290 | THARUNI NEELOTPALA K | 200 | 461 | 261 |
| TANISHA MANDLOI | 125 | 409 | 284 | KUMMARI AKHILA | 170 | 428 | 268 |

SCAN QR FOR ADMISSIONS

nConnect
Tech-enabled performance tracking

## ADMISSIONS ARE IN PROGRESS
FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

**Marks improvement in Long-term Students**

| Student Name | NEET 25 (Marks) | Re-NEET 26 (Marks) | Increase in marks |
|---|---|---|---|
| GOLLA SREESANTH | 170 | 557 | 387 |
| EDIGA AKSHITHA | 204 | 620 | 416 |
| J CHARAN KUMAR | 200 | 525 | 325 |
| J RAJ KRISHNA | 224 | 583 | 359 |



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



Sri Chaitanya

NEET-LONG TERM

VAIDYAH 2027

ADMISSIONS OPEN



తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50



NEET 2026 RESULTS

Infinity Learn BY SRI CHAITANYA

41 Years of Excellence 1986-2026

## సమాజంలో మీ బిడ్డను 'డాక్టర్ గారు' అని పిలుస్తుంటే మీ గుండె గర్వంతో ఉప్పొంగే ఆ క్షణం కోసమే...

# శ్రీచైతన్య అహర్నిశలూ శ్రమిస్తుంది!

NTA ప్రకటించిన...ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సాధించిన టాప్ 100 లోపు ర్యాంకులన్నీ ఒక్క శ్రీచైతన్యవే! మరే ఇతర విద్యాసంస్థకూ లేనేలేవు.




UPLAKSHYA GOYAL
APP. No.260410040821 (DLP)

GAURAV SINGH
APP. No.260410079810 (DLP)

BURA SAI SHARAN
APP. No.260410265143 (OBC)
Sri Chaitanya Techno School Student

KANDAGATLA HANEESH
APP. No.260410276126 (OBC)
2 Yrs. Class-room Student

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 17 ర్యాంకులు

RANK 16 KARTIK CHAUDHARY
RANK 19 BURA SAI SHARAN
RANK 20 VAISHNAVI DAS
RANK 21 KANDAGATLA HANEESH
RANK 36 NAMALA PRERANA
RANK 38 A SAI CHARAN REDDY
RANK 39 RANVEER KUMAR
RANK 40 SATWIK PATNAIK
RANK 48 SUCHITA MANNE
RANK 62 RAVIKIRAN KINI
RANK 63 PRAKUL GARG
RANK 74 GRANDHI HANEESH
RANK 83 K S G TEJOARUNIMA
RANK 86 R JAYASHANMUKHI
RANK 91 RUTUMBIKA MOHANTY

ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు, అహర్నిశలు శ్రమించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు 17 ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీలో 100 లోపు 71 ర్యాంకులు

Scan the QR Code for NEET LONG-TERM Registration

శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net | Ph: 040 66 06 06 06

**NEET 2026 Results**

శ్రీచైతన్య మైక్రో షెడ్యూల్స్... క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీలపై తిరుగులేని పట్టు! పక్కా ప్రణాళికతో NEET 2026లో ర్యాంకుల ప్రభంజనం సృష్టించిన ఏకైక సంస్థ శ్రీచైతన్య!

# వేలాది ర్యాంకులతో విద్యార్థులను గెలిపించిన విజయవాడ శ్రీచైతన్య

గాయత్రి భవన్, శ్రీవైభవి ఎయిమ్స్ క్యాంపస్, శ్రీవశిష్ఠ భవన్, సరస్వతి భవన్, శారద భవన్, ఇంద్ర భవన్...



NEET 2026 టాప్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన

## ఆలిండియా ఆల్ కేటగిరీల్లో టాప్ 10 లోపు ర్యాంకులు

- 2 RANK – RANVEER KUMAR
- 2 RANK – PORIKA SUNNY (తెలంగాణ విద్యార్థి)
- 3 RANK (ALL INDIA)
- 3 RANK (ALL INDIA)
- 5 RANK – DURA SAI SHABAN (ఆంధ్రప్రదేశ్ విద్యార్థి)
- 6 RANK – K HANEESH (తెలంగాణ విద్యార్థి)
- 9 RANK – GAURAV SINGH

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

RANK 103, 108, 118, 123, 126, 156, 158, 159, 167, 184, 214, 223, 239, 244, 259, 271, 276, 277, 282, 283, 287, 291, 292, 352, 359, 368, 393, 406, 416, 423, 436, 472, 494, 513, 521, 533, 549, 596, 599, 610, 621, 624, 625, 639, 645, 658, 663, 694, 711, 754, 759, 764, 769, 823, 862, 864, 873, 890, 891, 905, 959, 962, 965, 966, 967, 970, 992

*Congratulations to Students, Parents & Staff*

మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో NEET-2026 లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా లాంగ్‌టర్మ్‌లో 330 మందికి తెలుగురాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

## Sri Chaitanya VAIDYAH MISSILE-720 Programme

మరిన్ని వివరాలకు: 91779 54222, 98843 94035, 80082 32244, 89772 88668

Merit concessions based on NEET-2026 Marks in Andhra Pradesh

| Marks range | Concession |
|---|---|
| >450 | 90% |
| 440 to 449 | 80% |
| 430 to 439 | 70% |
| 420 to 429 | 60% |
| 410 to 419 | 50% |
| 400 to 409 | 30% |
| 390 to 399 | 20% |

Note: above concessions are applicable upto 24th July 2026

VIJAYAWADA: GIRLS RESI: SRI VYBHAVI-8008232244, 9515914411 | BOYS RESI: SRIPRADHA BHAVAN-9177954222,8977288668, 9100085360 | DAYS: INDRA TOWERS 9676398777, 8142566888, 9849488444 |VISAKHAPATNAM: BOYS RESI: SRI PADHA BHAVAN, DWARAKANAGAR-9177524187, 8106034888| GIRLS RESI: SRI VAIBHAVI CAMPUS, WALTAIR UPLANDS-8790563336, 7396555694 | SRI PADHA BHAVAN, BOYAPALEM 9494012024, 7989126399, 9177201369 | DAYS: SRI PADHA BHAVAN, DWARAKANAGAR 9177524187, 8106034888 | SOUDHAMINI SOUDHA CAMPUS, GAJUWAKA 9177643514, 9908953988 | RAMAN BHAVAN, KURMANNAPALEM-8985645131,9848375896 | TIRUPATHI: DAYS & RESI BOYS:MAIN CAMPUS: 0877-2264474, 0877-2252535, 9966445018, 9912340877 | VEDA VYAS BHAVAN-3-8978333491 | DAYS & RESI GIRLS: VEDA VYAS BHAVAN-1-9100091734, 9398279448 | NELLORE-9701977666 | KURNOOL: DAYS: PADMAVATHI BHAVAN-9494668663, 9515982277 | ANANTHAPUR-9100026952, 9704511666 | KAKINADA: DAYS & RESI: KAKINADA CAMPUS - 9494666361, 9493768099 | RAJAHMUNDARY: 9652990151, 9177665465 | GUNTUR: DAYS & RESI: NEET LONG TERM CAMPUS- 9704266444, 9502875525, 9177503618, 9100918604 | TIRUPATHI: VEDAVYAS-1: 9100091734, 9398279448 | VEDAVYAS-3: 8978333491 | MAIN CAMPUS: 0877-2264474, 0877-2252535, 9966445018, 9912340877

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

**Sri Chaitanya ACADEMY** — India's Most Trusted Result-Oriented Coaching Center!

ADMISSIONS OPEN NEET & IIT-JEE 1 & 2 Years Courses

VISAKHAPATNAM: DWARAKA NAGAR - 91774 44307, 95151 11047 | GAJUWAKA - 95152 22373, 70931 85111

**Know Your Place Among Crores of Students**

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount — Get UP TO 100% SCHOLARSHIP* • NASA Trips • Gadgets • Cash Prizes

SCORE 2026 FOR GRADES 3-11 — INDIA'S LARGEST TALENT SEARCH EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE)

శ్రీచైతన్య స్కూల్ — Sri Chaitanya Educational Institutions — Infinity Learn

Exam Dates » 4 అక్టోబర్ & 11 అక్టోబర్ 2026

Scan the QR code for Registration

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040 6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తిరుపతి

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Nellore, Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50


**విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు**

7లో

**సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: మంత్రి దుర్గేష్**

# కూత పెట్టిన తొలి హైడ్రోజన్ రైలు

**హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ**

**పచ్చదనం పరిరక్షణ కోసం రైల్వేలో ఇది చరిత్రాత్మకం: ప్రధాని**

**జపాన్, చైనా, అమెరికా తర్వాత భారత్‌లోనే హైడ్రోజన్ రైలు**

**చండీగఢ్,జులై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోడీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని >>7



శుక్రవారం హర్యానాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఏపి

**మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**

**వర్చువల్‌గా 75 స్టేషన్లను ప్రారంభించిన ప్రధాని మోడీ**

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర అని, రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంకింద12.56 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రగ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల >>7



శుక్రవారం కమ్యూనికేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

**బెంగాల్‌లో అత్యధికంగా 93.7% పోలింగ్**

**మీనాక్షి నటరాజన్ నామినేషన్ నిర్ణయం ఆర్వోదే**

**'సర్' తర్వాత సిఎం రేవంత్‌కు రెండు ఓట్లుండవు**

**మీడియా, కమ్యూనికేషన్ అధికారుల మీట్‌లో సిఇసి జ్ఞానేశ్ కుమార్**

**హైదరాబాద్,జులై 17: ప్రభాతవార్త, ప్రధానప్రతినిధి:** దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఈప్రక్రియలో భాగస్వాములందరికీ కీలక బాద్యతలుంటాయని ఎన్నికల కమిషన్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో దేశవ్యాప్తంగా మీడియా, కమ్యూనికేషన్ అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన అనేక విషయాలను వెల్లడించారు. ఎన్నికలసంఘం ప్రతి ఒక్క కార్యాచరణ కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని, ఎన్నికల చట్టాలు, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా జారీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థుల్లో అవగాహన పెంచేందుకుగాను >>7

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త



శుక్రవారం నరసరావుపేటలో జరిగిన రుణమేళాలో చెక్కులు పంపిణీ చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సిఎం చంద్రబాబు తదితరులు

**వికసిత్ భారత్ ఎన్డీయే లక్ష్యం**

**సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి సహకరిస్తున్నాం: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

**ప్రజల వద్దకే రుణాలు అసాధారణం: సిఎం చంద్రబాబు**

**వివిధ వర్గాలకు రూ.3,216 కోట్ల రుణాలు పంపిణీ**

**నరసరావుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో భారీ రుణమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకేవెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలేకాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చ డానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేర డానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీషెడ్యూలుచేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకురుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం.మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా >>7



# 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

**1 నుంచి ఇంటర్ దాకా 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి**

**గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీలకూ వర్తింపు: మంత్రి లోకేష్**

**విజయవాడ.జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం అర్హుల వివరాలు మనమిత్ర, లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకూ 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవోను విద్యామంత్రి నారా లోకేష్ విడుదల చేసారు.చదువుకునే ప్రతి చిన్నారికి తల్లికి వందనం పథకం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంచేశారు. ఏ మంచి పని చేపట్టాలన్నా తల్లిని తల చుకుని ప్రారంభిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.పిల్లల బంగారు భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్..పిల్లల చదువులకు మూలధనంగా అందించే ఆర్థిక సాయం పథకానికి తల్లికి వందనంగా నామకరణం చేశారు. చదివే పిల్లలు అందరికీ వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఎన్నికలకు ముందు యువగళంపాదయాత్రలో ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలుచేశారు. రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా జీవో విడుదల చేశారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రూపొందించేందుకు లోకేష్ ఒక బృహత్తర యజ్ఞం చేపట్టారు. తల్లికి వందనం దేశంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అతి ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకంగా నిలుస్తోంది. ఎటువంటి ఆంక్షల్లేకుండా..పిల్లలను చదివించడమే అర్హతగా రూపొందించిన తల్లికి వందనం పథకం నిధులు ఈనెల 22వతేదీ నుంచి 24వరకు తల్లుల ఖాతాలకు జమ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. వరసగా రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే నిధులు విడుదల చేయడం పిల్లల >>7



# బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

**59వ పిఎంగా 20న బాధ్యతల స్వీకారం**

**లండన్,జులై 17:** బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీబర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయనసోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేకసమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహమ్మద్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా షబానా మహమ్మద్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈ ఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదని వ్యాఖ్యానించారు. సోమవారం >>7

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

**పొగాకు రైతులను వెంటనే ఆదుకోండి: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్థిరీకరించేందుకు కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రొయ్యల మేతకు వినియోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగటం ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కారణంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా తన ఇంటికి వచ్చినప్పుడు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలోనే అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, ఎగుమతి దారులు, హేచరీలు, మేత తయారీ దారులు ఇతర అనుబంధ రంగాలకు ఆక్వా పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందని సీఎం వివరించారు. మేత లభ్యతలో చిన్న అంతరాయం కూడా ఆక్వా రైతుల మనుగడ, ఎగుమతులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతోందని తెలిపారు. రొయ్య మేత తయారీదారుల >>7



# నేడు నింగిలోకి విక్రమ్-1రాకెట్

**ఉదయం 6 గంటల నుంచి కౌంట్ డౌన్**

**సూళ్లూరుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రథమంగా ఇస్రో, స్వదేశీ ప్రైవేట్ కీలక భాగస్వామ్యతో రూపొందించిన విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 6 గంటలకు కౌంట్ డౌన్ మొదలుపెట్టి 11గంటల 30నిమిషాలకు రాకెట్ను నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరుగనున్నది. చిన్నపాటి రాకెట్ కావడంతో కేవలం ఐదున్నర గంటల కౌంట్ డౌన్‌తో ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇస్రోశాస్త్రవేత్తలు పూర్తిచేశారు. హైదరాబాదుకు చెందిన స్పేస్ టెక్‌స్టార్ట్ అప్ సమస్థ రూపొందించిన విక్రమ్1 అనే ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్ అనే నామకరణం చేశారు. విక్రమ్ రాకెట్ 24మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్‌లు కలిగి ఉన్న రాకెట్.రాకెట్ బరువును తగ్గించి,ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు.ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడుదశల్లో ఘన ఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్‌లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహాన్ని భూమికి 450కిలో మీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్‌లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమకాలిన కక్షలోనికి ప్రవేశ పెట్టేందుకువీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు.ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్షలోకి ప్రవేశపెట్టే సామర్థంతో ఈ రాకెట్ పనిచేస్తుంది.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి



ప్రగడ కోటయ్య(ఫైల్)

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాబంధు, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కూటమి ప్రభు త్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో చేనేత రంగ పటిష్టత ప్రగడ కోటయ్య ఆది నుంచి అలుపెరగని కృషి చేశారు. స్వాతంత్రం రాకముందు, వచ్చిన తరవాత రాష్ట్రంలో నేతన్న జీవన ప్రమా ణాలు మెరుగుపరచడానికి, నూలు సరఫరాకు ఉద్యమాలు నడిపిన చరిత్ర ప్రగడ కోటయ్యది. 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30వరకు కోటయ్య సత్యాగ్రహం నిర్వహించారు. పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.దీంతో ఆనాటి కేంద్రప్రభుత్వం దిగి వచ్చి, ప్రగడ కోటయ్య డిమాండ్లకు అంగీకారం తెలపడంతో 75రోజుల పాటు సాగిన సత్యగ్రహం ఉద్యమాన్ని కోటయ్య విరమించారు. నేతన్నలకు మెరుగైన జీవనం అందించడానికి కోటయ్య జైలు జీవితం సైతం అను భవించారు. నెల్లూరు, చీరాల,రాజమండ్రిలో సహకార నూలు మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. >>7




# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

- **ప్రభుత్వ ప్రతినిధుల క్రిమినల్ కేసుల వ్యవహారంపై బిల్లు**
- **వర్షాకాలం సమావేశాల నుంచి మినహాయింపు!**
- **జెపిసి నివేదిక ఆలస్యమయ్యే అవకాశం**

**న్యూఢిల్లీ,జులై 17:** దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ అనెక్స్‌లో బిజెపి ఎంపీ, జెపిసి ఛైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025పై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దీంతో అదనపు సమయం కోసం కేంద్రాన్ని కోరింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో తీవ్రచర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జెపిసి ఇటీ వల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది.శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ,ఎన్‌సిపి శరద్‌పవార్‌పార్టీ ఎంపి సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు.

18-7pg6:18-7pg6.qxd 7/18/2026 12:21 AM Page 1



వార్త


ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

న- బెర్ట్రండ్ రస్సెల్


# స్వయంకృతాపరాధమే!

ఎవ్వరికోసం ఎవరున్నారు పొండిరా పొండి! అన్న 'ధర్మదాత' సినిమాలో ఓ తండ్రి తన్నొదిలి వెళ్లిపోతున్నబిడ్డల్ని ఉద్దేశించి చేసిన ఆక్రందన చరణాలు గుర్తొస్తున్నాయంటే అంతకు మించిన ఉదంతమేదో మదిలో కదలాడుతున్నట్లే ఉంది. ఇప్పుడలాంటి మాటలే పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నోటంట వినిపిస్తున్నాయి. ఎంత మంది తన్నొదిలి వెళ్లిపోయినా తనకేంకాదని ఎంతో నిర్భీతిగా చెప్తున్నారు. ఆమె, ఆమె పార్టీ ఓటమి చెందినప్పట్నించీ రోజుకొక్కరుగా, లేకుంటే సమూహాలుగా తృణమూల్ కాంగ్రెస్‌ను వదిలిపెట్టి బయటపడిపోతున్నారు. అయినా ఆమెకు జంకూబొంకూలేదు. ఇంకెంత మంది వెళ్లిపోతారో మొహమాటం లేకుండా వెళ్లిపోవచ్చునంటున్నారు. ఎంత ధీమాయో ఆమెకి. ఇంత క్రితం వ్యవహారశైలిలో ఇంతే ధీమాగా ఉండే మాజీ ప్రధాని ఇందిరాగాంధీని చూసాం. భారతదేశంలో, ప్రాంతీయ రాజకీయ పార్టీల పుట్టుక, ఎదుగుదల ఎంత విచిత్రంగా ఉంటుందో దాని ఉత్థానపతనాలూ అంతే విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో 'అధికారాంతమున చూడవలెనన్నట్లు ఎంతటి వారికైనా అధికారం చలాయించినంత కాలమే తమ మాట చెల్లుబాటు అవుతోంది తప్ప ఆ తర్వాత వారికి మాటలు చెల్లుబాటు కావు. అధికారమున్నప్పుడు వందిమాగధులు, బజాభజంత్రీలు సర్వసాధారణం. ఆ తర్వాతే వారి తిప్పలు చూడాలి. పలుకరించే వారుండరు. వారు అధికారంలో ఉన్నప్పటి మంచి చర్యలు కూడా ప్రజావ్యతిరేక చర్యలుగా చిత్రీకరించబడతాయి. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడినా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి వుంటే పార్టీలో చీలికలు వచ్చి ఉండేవి కాకపో వచ్చు. ఎప్పుడైతే తాను ఓడారో అప్పుడే ఆమెకు చీడ మొదలైంది. పార్టీ అధ్యక్షురాలిగా ఉంటే ఉండు లేకుంటే అన్నంత స్థాయిలో ఆమెకు అంతక్రితం పరిపాలనలో ఉన్న సందర్భంలో ఆమె అడుగులకు మడుగులొత్తినవారే ఎదురు తిరిగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన నిర్ణయాలను ఇప్పుడు విమర్శిస్తున్నారు. అదే ఆమె మళ్లీ నెగ్గి అధికారంలో ఉండిఉంటే వీళ్లంతా మళ్లీ పదవుల కోసంఆమెను దండకాలతో వల్లించేవారు. కానీఇప్పుడైతే తాజా పరిస్థితుల రీత్యా దండ ఎప్పుడు వేద్దామా? అని ఎదురు చూస్తున్నారని చెప్పకతప్పదు. పార్టీ ఓటమి తర్వాత మమతా బెనర్జీ నాయకత్వానికి కొత్త సవాళ్లు ఎదురయ్యాయి. తిరుగుబాటు వర్గాల ఉనికి, బహిష్కృతులైన వారో, రాజీనామాలు సమర్పించిన వారికి అధికారబిజెపి ఇస్తున్న వత్తాసు కారణంగా ఆమె మిక్కిలి నలిగిపోతున్నారు. ఇవన్నీ అవకాశ రాజకీయాలకు పరాకాష్ట. ఇందుకు ఎవరికీ, ఏరాజకీయ పార్టీకీ మినహాయింపు లేదు. ఆమెతో విభేధించిన లోక్‌సభ సభ్యులు చాకచక్యంగా మరో గ్రూపు కట్టడంతో వారి కోసం ఎన్నికల కమిషన్‌లో నమోదైన దేశవ్యాప్త ప్రజలెవరికీ తెలియని ఓ రాజకీయ పార్టీ. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక్కసారిగా తెరపైకొచ్చేసింది. వామపక్షాల సుదీర్ఘ పాలనకు ముగింపుతెచ్చి అధికారంలోకి వచ్చిన తృణమూల్‌కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మమతాబెనర్జీ దాదాపు 3టర్మ్‌లు ఏకఛ్ఛత్రాధిపత్యంగా పాలించారు. వామపక్షాల కంచుకోటను బద్దలుకొట్టడం చాలాకష్టమని తెలిసినా ఎదురొడ్డి పోరాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏకు ఆధిపత్యం వహిస్తున్న భారతీయజనతా పార్టీపశ్చిమబెంగాల్‌లో ప్రాభవం కోసం ఎప్పుడైతే పావులు కదుపుతుందో అప్పట్నించే తృణమూల్ కాంగ్రెస్ కాస్త డిఫెన్స్‌లో పడింది. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి సజావుగా రాష్ట్రపాలన సాగించడంలో ఆమె వెను కడుగు వేశారు. పైగా సాధారణ పరిపాలనాంశాలను రాజకీయ యోచన వైపు నడిపించి నవ్వులపాలయ్యారు. జనంలో ఆమెకు నిరాదరణ ఉందన్న విషయాన్నిగుర్తించ లేకపోయారు. స్వరాష్ట్రంలో 15ఏళ్లపాటు ఆధిపత్యం చలాయించి తాజా ఎన్నికల్లో ఓటమి ఆమె స్వయంకృతా పరాధమే అయినా తన శక్తినంతా కూడకట్టి కేంద్ర ప్రభుత్వం మీద ప్రయోగించారే తప్ప పార్టీ నిర్మాణం కోసం, కార్యకర్తల్లో విశ్వాసం కల్పించే ప్రయత్నం చేయలేకపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాయకత్వశైలి, సంస్థాగత బలహీనతలను సమీక్షించుకుని మళ్లీ కూడగట్టుకు నేందుకు ప్రయత్నించడం అవసరం. కానీ మమతాధోరణిలో రాజీవైఖరి కనపడడం లేదు. మళ్లీ వామపక్షాలు పుంజుకోడానికిఅవకాశాలు కల్పిస్తున్నట్లుగా విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో నిరుద్యోగంపాలు ఎక్కువే. పరిశ్రమల అభివృద్ధిపై ఆశలు అడియాసలయ్యాయి. అవినీతి ఆరోపణలను పెద్దగాపట్టించుకోలేదు. ప్రతిపక్షాల మాటంటేపడేది కాదు. అధికార కేంద్రీకరణతో పాటు, బంధుప్రీతిగా చెప్పబడిన తన మేనల్లుడికి అధికార కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడం పార్టీ శ్రేణులకు రుచించలేదు. సంస్థా గత ఐక్య విషయంలో అడ్డొచ్చిన అన్నిఅంశాలను పరిశీలించి విశ్లేషించుకుని తగు నిర్ణయాలు తీసుకుంటే ఆ పార్టీకి మనుగడ ఉండే అవకాశముంది. లేకుంటే ఏ రాజకీయ పార్టీయైనా ప్రజాదరణకు దూరమై కాలగర్భంలో కలిసిపోయినా ఆశ్చర్యం లేదు. ఇప్పుడు అధికారం లేకపోవచ్చు. కొద్దోగొప్పో చెప్పుకోదగినస్థాయిలోఎమ్మెల్యేలు గెలిచారు. ఎంపీలు కూడా ఉన్నారు. ఎంపీలుగ్రూపులుగా వేరే ఊరూ పేరులేని రాజకీయ పార్టీకి చేరబడిపోయి అనర్హతవేటు నుంచి గట్టెక్కారు. ఎవరినీ నమ్మలేక కలకత్తాలోని పార్టీ కార్యాలయాల భవనాలనూ కాపాడుకోలేని పరిస్థితి ఉంది. అధికారం ఉన్నా లేకున్నా తాము జనంతోటేనన్న స్పష్టమైన సంకే తాలు పంపాల్సిన బాధ్యత మమతాబెనర్జీపైఉంది. రాజ కీయాలనడపడంలో సంఘర్షణ వైఖరి తగ్గించుకోవడం కలిసొస్తుంది.

> జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్లరాదు, అనుభవపూర్వకంగా మాత్రమే వస్తుంది.
>
> మార్షల్



> తనకోసం జీవించువాడు సామాన్యుడు, ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు, మహనీయుడు.
>
> బైరన్



## ప్రజావాక్కు



### విద్యారంగంపై వాతావరణ ప్రభావం

వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పుడు విద్యా రంగంపైనా తీవ్రంగా పడుతోంది. దేశంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగాపెద్దసంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు దూరమవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. తీవ్రమైన ఎండలు కేవలం ఆరోగ్య సమస్యలకు మాత్రమే కాకుండా, విద్యార్థుల అభ్యాసం, హాజరు, మానసిక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి సెలవులను పొడిగించడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యా క్యాలెండర్‌ను పునఃసమీక్షి ం చాల్సి న అవసరంఉంది. ఉదయం వేళల్లో తరగతులు నిర్వ హించడం, అవసరమైతే ఆన్‌లైన్ లేదా మిశ్రమ బోధన విధానాలను అమలు చేయడం, పాఠశాలల్లో తాగునీరు, నీడ, శీతలీకరణ సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపట్టాలి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ గురుకుల ఫ్రీడమ్ స్కూల్‌లో కొన్నిమౌలిక వసతులు, నూతన సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్య అవసరం. ట్రైబల్ ఫ్రీడమ్ స్కూల్‌కుచాలా దూరం నుండి విద్యార్థులు వస్తున్నారు. నిరక్షరాస్య కుటుంబాలు, డ్రాప్ అవుట్ విద్యార్థులు, ఇప్పుడే విద్యాభ్యాసం చేస్తున్నారు. సబ్జెక్ట్స్ తొందరగా అర్థంకాక వెనకబడి ఉన్నారు. కనుక కొందరు విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారు. ఫ్రీడమ్ స్కూల్ టీచర్స్‌కు నోటీసులు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటకరంగం కేవలం వినోదసాధనం మాత్రమే కాదు, అది ఆర్థికవ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు, అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. రవాణా, పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలి.

- బి.మేఘనాదం, విశాఖపట్నం

### కరవును అధిగమించాలంటే..

ఇప్పటికే వర్షాలు పడి కళకళలాడాల్సిన జలాశయాలు నీటి చుక్క లేక వెలవెలపోతున్నాయి. మరోపక్క పొలాల్లోనే ఎండిపోతున్న వారి నార్లు. జలాశయాల్లో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతం. కరవు ప్రభావం నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ప్రకృతి మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకోవాలి. నీరు నిల్వ వుంటే ఎలాంటి కరవునైనా అధిగమించవచ్చు. నీటిని ఆదా చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి. అంతేకాకుండా చెరువులలో నిర్మించిన కట్టడాలను తొలగించి, అందులో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే, ఎండాకాలంలో కూడా నీళ్ళు పుష్కలంగా లభిస్తాయి. ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించి నీటి నిల్వలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను పెంచుకోవచ్చు. ఎక్కడ నీళ్ళు ఉంటాయో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. అందుకోసం నదుల అనుసంధానం జరిగితే, వృధాగా సముద్రంలో కలిసే నీటిని ఉపయోగించుకోవచ్చు. ఎలాంటి కరవునైనా ఎదుర్కోవచ్చు.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఆధార్ వివరాలు ఐచ్ఛికం మాత్రమే

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి కాదు. కానీ క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓ అధికారులు ఆధార్ వివరాలు తీసుకుని ఓటరు హక్కులకు గోప్యత భంగం కలిగిస్తూ ఆధార్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. ఓటరు స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్ వివరాలు తీసుకోవాలి. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### బిసిల అభ్యున్నతికి కృషి చేయాలి

బిసి కుటుంబాలు చాలా వరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు పెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అదిసమంజసమే. ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న కోచింగ్ కేంద్రాలలో కూడా నామమాత్రపు ఫీజు ఉంటే ఎంతో మంది పోటీలో తప్పక నెగ్గుతారు. ప్రభుత్వం చేపట్టే ఇతర నూతన పథకాల్లో ఈ అంశాన్ని చేర్చాలి.

- బి.మేఘూనాదం, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు

మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

**తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈ పరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయం విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమై ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నం పెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగి కృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుండి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన మేరకు రైతులకు ఊరట కల్పించలేకపోతున్నారు. మానవుడు చేస్తున్న దగాలే కాదు ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడా రైతన్నలపై పిచ్చిబట్టి, పగబట్టి, వ్యవహరిస్తున్నదేమోనని పిస్తున్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. ఎల్‌నినో కారణంగా దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఈ ఖరీఫ్ సీజన్‌పై ప్రభావం చూపుతున్నది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడిన ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ సంక్షోభం ఏర్పడి వ్యవసాయానికి కోలుకోలేని దెబ్బతగులుతుందని చెప్తున్నారు. దేశ వాతావరణ పరిస్థితులపై 'క్లైమేట్ ట్రెండ్' సంస్థ ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. భారత్‌లో అంతంత మాత్రంగా ఉన్న వర్షపాతం సూపర్ ఎల్‌నినో ఏర్పడడంతో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. దేశంలో నైరుతి రుతుపవనాల అంతరాయంతో పాటు అనిశ్చిత స్థితికి దారితీస్తుందంటున్నారు. తెలుగు రాష్ట్రాలను పరిశీలించినా అధిక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారికంగానే ప్రకటించారు. సాధారణంగా తెలంగాణలో కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాలకుపైగా ఖరీఫ్‌లో సాగవుతుంది. ఈ నెల మొదటి వారం వరకు యాభైఐదు లక్షల వరకే సాగు చేశారు. అందులో వరి 6.4 శాతం మాత్రమే. వరి సాగు ఖరీఫ్‌లో సాధారణంగా 70 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటి నుండి అన్నీ సజావుగా సాగినా ఈసారి ముప్పై లక్షలకు మించదని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా యాభై రెండు శాతం సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. ఇవే పరిస్థితులు కొనసాగితే విత్తిన మెట్ట పంటలు కూడా దక్కే అవకాశాలు లేవు. ఇప్పటికే నీటి కోసం నోరెళ్ల పెడుతున్నాయి. పప్పు దినుసులు సాగు ఇప్పటికే తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో మరింత దిగజారిపోయే ప్రమాదకర సంకేతాలు వెలువడుతున్నాయి. పప్పుధాన్యాల ధరలకు అదుపు ఉండదు. కృష్ణా, గోదావరి వాటి ఉపనదులపైఉన్న ప్రాజెక్టుల ఆయకట్టలో పంటల సాగు పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉంది. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు రాబోతున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెపుతున్నా అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు దృష్టి పెట్టాలని పాలకులు పదేపదే చెప్తున్నారే

## ఒక్క మాట

తప్ప నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం లేదు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రైతులకుఅందుబాటులో లేవు. ఉన్నత స్థాయిలో ఆదేశాలు ఇస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు యధావిధిగా మోసపోతూనే ఉన్నారు. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నా, తమకు సేవలుచేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. ఈ యేడాది కూడా ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ ఎత్తునే నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. పంపిణీ అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ నకిలీ నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు కట్టడి చేయలేకపోతున్నారు. ఇక మార్కెట్ మాయాజాలం గురించి ఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. యేడాది యేడాదికి దళారీల దోపిడీలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత పెరగడంతో వన్య ప్రాణులు మైదాన ప్రాంతంలోకి ముఖ్యంగా పంటలకు భారీ నష్టం కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. ఒకటి, రెండు కాదు. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసమైపోతున్నాయి. రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఇంతటి కష్టనష్టాల సాగులో మునిగితేలుతున్న రైతన్నలకు ఇప్పుడు ఎల్‌నినో రూపంలో వస్తున్న కరవుతో కోలుకోలేకుండాపోతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. తమకు జరిగిన అన్యాయాలను నిరసిస్తూ అన్నదాతలు అప్పుడప్పుడు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తమ సమస్యలు పాలకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం సంఘటితం కాలేకపోతున్నారు. అందుకు వారికున్న ఇబ్బందులు వారికున్నాయి. గత రెండు శతాబ్దాలుగా పరిశీలించినా ఏదో ఒకటి, రెండు సార్లు తప్ప రైతులు సంఘటితంగా ఉద్యమించిన సందర్భాలు లేవని చెప్పచ్చు. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహం ప్రకారం ఈసంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దాదాపురెండు లక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ నిరసనలు కొనసాగించారు. ఈనిరసనల్లో వందలాది మంది మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు లేఖ రాసిపెట్టి తనువుచాలించారు. రైతులు సంఘటితంగా ఇటీవల కాలంలో పోరాటం జరిపిన సమ్మెగా దీన్ని పేర్కొనవచ్చు. అంతకుముందు బ్రిటిష్ పాల కుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం మూడు చట్టాలను తీసుకువచ్చింది. ఆచట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్డీ సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమంజరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలనే నినాదంతో సాగిన ఆ ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆతర్వాత 1930ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీ చేయాలని తదితర ముప్పైఐదు డిమాండ్లు ఢిల్లీని చుట్టుముట్టిన రైతు ఉద్యమానికి తలవంచిన ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధిక శాతం డిమాండ్లను అంగీకరించింది. మొన్న కేంద్రప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లకు అంగీకరించి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకుంది. ఏది ఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈపరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనేవిషయంవిస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. ●

# పర్యాటక రంగంలో భద్రతకే మొదటి ప్రాధాన్యత

సి.హెచ్.ప్రతాప్

భారతీయులలో అంతర్జాతీయ విహారయాత్రల పట్ల ఆసక్తి గడిచిన కొద్ది కాలంగా ఊహించని స్థాయిలో వృద్ధి చెందుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించాలనే కాంక్షతో లక్షలాది మంది ప్రజలు విదేశీ ప్రయాణాలను ప్రణాళిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలైన వియత్నాం, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా వంటి ప్రాంతాలు భారతీయ పర్యాటకులకు అత్యంత అనుకూలమైన వేదికలుగా మారాయి. ఈ దేశాలలోని వైవిధ్యభరితమైన సంస్కృతి, ప్రకృతిఅందాలు, సులభతరమైన ప్రయాణ వసతులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే పర్యాటక రంగం ఇంతగా విస్తరిస్తున్న తరుణంలో, ఇటీవల వియత్నాం దేశంలో చోటు చేసుకున్న స్పీడ్‌బోట్ ప్రమాదం అంతర్జాతీయ పర్యాటక రంగంలో భద్రతా ప్రమాణాల ఆవశ్యకతను, అత్యవసర రక్షణ చర్యల ప్రాముఖ్యతను ప్రపంచానికి స్పష్టంగా గుర్తు చేసింది. విహారయాత్ర అనేది మానసిక ఉల్లాసాన్ని, జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను అందించాల్సిన అద్భుతమైన అనుభవం. కానీ అతిచిన్న నిర్లక్ష్యం లేదా భద్రతా లోపాలు సంభవించి నప్పుడు ఆ ఆహ్లాదకరమైన వాతావరణం క్షణాల్లో తీవ్ర విషాదంగా మారుతుందనే కఠిన వాస్తవాన్ని వియత్నాం పడవ ప్రమాద ఘటన నిరూపించింది. అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణంలో అకస్మాత్తుగా తీవ్ర మైన మార్పులు సంభవించాయి. ఆ సమయంలో స్పీడ్ బోట్ చురుగ్గా, వేగంగా మలుపు తిరగడం, అదే క్షణంలో పడవలోని ప్రయాణికులందరూ ఒకే వైపునకు కదలడం వల్ల జలవాహనం తన సమతుల్యతను కోల్పోయి ఒక్కసారిగా నీటిలో బోల్తా పడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రయాణికుల రక్షణకు అవసరమైన ప్రాణరక్షక జాకెట్లు బోట్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ప్రతి ప్రయాణికుడు నిబంధనల ప్రకారం ధరించాడా లేదా అనే అంశం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. జలరవాణా రంగంలో ప్రాణరక్షక జాకెట్లు, సీటు బెల్టులు, ప్రయాణానికి ముందు ఇచ్చే అత్యవసర రక్షణ సూచనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యే నిబంధనలు కావు. అవి మానవ ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన రక్షణ కవచాలు. ప్రస్తుత రోజుల్లో ప్రతి సంవత్సరం కోట్లాది మంది భారతీయ పౌరులు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. వివిధ కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు, స్నేహితుల సమూహాలు, కుటుంబాలుపెద్ద సంఖ్యలో అంతర్జాతీయ పర్యాటక ప్యాకేజీలను ఎంచుకుంటున్నారు. అయితే పర్యాటకులు తాము సందర్శించబోయే ప్రదేశాలలోని అందాలపై, వినోదంపై చూపేఆసక్తితోపాటు, అక్కడ లభించే భద్రతావసతులపై కూడా సమానమైనశ్రద్ధ చూపించాల్సిన బాధ్యత ఉంది. పర్యాటక సేవల నిర్వాహకులు అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తున్నారా లేదా అని ప్రయాణికులు ముందే పరిశీలించాలి. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలాస్పందించాలి, ప్రాణరక్షక పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలని పర్యాటకులకు కనీసఅవగాహన ఉండటం అవసరం. పర్యాటకరంగ నిర్వహణసంస్థలుకూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పుడు ఎంతటి లాభదాయకమైన ప్రయాణాలనైనా నిస్సంకోచంగావాయిదా వేయాలి. ప్రతి ప్రయాణానికిముందు పర్యాటకులకు

# పటిష్ట జలమార్గమే వాణిజ్యానికి సరైన 'రూటు'

డి జె మోహన రావు

ప్రపంచ వాణిజ్య రంగంలో పోటీ స్వరూపం వేగంగా మారుతోంది. ఒకప్పుడు చౌక శ్రమశక్తి ఆధారంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం పోటీతత్వానికి ప్రధాన కొలమానంగా ఉండేది. అయితే నేడు ప్రపంచ సరఫరా గొలుసుల యుగంలో, ఉత్పత్తి చేసిన వస్తువులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎంత వేగంగా, ఎంత తక్కువ సరుకు రవాణా వ్యయంతో చేర్చగలమన్నదే దేశాల ఆర్థిక సామర్థ్యాన్ని నిర్ణయిస్తోంది. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలుస్తున్నప్పటికీ, సమర్థవంతమైన సరుకు రవాణా వ్యవస్థను నిర్మించడం ఇప్పటికీ ప్రధాన సవాలుగానే ఉంది. గతంలో భారత సరుకు రవాణా వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో 13-14 శాతంగా అంచనా వేయబడగా, పరిశ్రమల ప్రోత్సాహం అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)-ఎన్‌సీఏఈఆర్ తాజా అధ్యయనం ప్రకారం అది సుమారు 7.97 శాతానికి తగ్గినట్లు వెల్లడైంది. అయినప్పటికీ, అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే ఈ వ్యయాన్ని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని అదే అధ్యయనం సూచిస్తోంది. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగాన్ని ప్రపంచ మార్కెట్‌లో మరింత పోటీతత్వంతో నిలబెట్టగల వ్యూహాత్మక సాధనంగా జలరవాణా ప్రాధాన్యం సంతరించుకుంది. భారతదేశానికి సుమారు 7,500 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, దాదాపు 14,500 కిలోమీటర్ల మేర నౌకాయానానికి అనువైన నదులు, కాలువలు, సముద్రంతో అనుసంధానమైన ఉప్పునీటి సరస్సులు, జలాశయాలు ఉన్నాయి. అయినప్పటికీ, దేశీయ సరుకు రవాణాలో అంతర్గత జలమార్గాల వాటా ఇప్పటికీ సుమారు 2-3 శాతం పరిధిలోనే ఉంది. సరుకు రవాణా ప్రధానంగా రోడ్డు, రైల్వే మార్గాలపైనే ఆధారపడటంతో జాతీయ రహదారులపై రద్దీ, ఇంధన వినియోగం, కాలుష్యం, రవాణా సమయం పెరుగుతున్నాయి. దీనికి భిన్నంగా జలరవాణా తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ సరుకును తరలించే సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా, దీర్ఘదూరాల్లో భారీ సరుకును వ్యయ సమర్థంగా రవాణా చేసే అత్యంత సమర్థమైన మార్గాలలో ఒకటిగా నిలుస్తుంది. అందువల్ల జలరవాణా కేవలం ప్రత్యామ్నాయ రవాణా విధానం మాత్రమే కాదు, దేశ ఆర్థికపోటీ తత్వాన్ని బలోపేతం చేసే మౌలిక వ్యూహం. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో సముద్ర రవాణా ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తోంది. పరిమాణం పరంగా దేశ విదేశీ వాణిజ్యంలో సుమారు 95 శాతం, విలువ పరంగా దాదాపు 68-70 శాతం ఓడరేవుల ద్వారానే జరుగుతోంది. అయితే దేశంలోని పారిశ్రామిక కేంద్రాల నుంచి ఓడరేవులకు సరుకునుచేర్చే అంతర్గత రవాణా వ్యయమే అనేక సందర్భాల్లో సముద్ర రవాణా వ్యయానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా మారుతోంది. ఈ బలహీనతను అధిగమించాలంటే సాగర్ మాల కార్యక్రమాన్ని అంతర్గత జలమార్గాలు, ప్రత్యేకసరుకు రవాణా రైలు మార్గాలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక



ఆర్థిక మండళ్లతో సమర్థంగా అనుసంధానించాలి. అప్పుడే ఉత్పత్తి కేంద్రం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు సమగ్ర బహుళ రవాణా వ్యవస్థ ఏర్పడి, భారత తయారీ రంగానికి మరింత పోటీతత్వం లభిస్తుంది. అయితే భారతజలమార్గాల అభివృద్ధి అనేక ప్రకృతిసిద్ధమైన, నిర్మాణాత్మకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. నదీ గర్భాల్లో విస్తృతంగా పూడిక పేరుకుపోవడం వల్ల నౌకల రాకపోకలకు అవసరమైన కనీస లోతు ఏడాది పొడవునా అందుబాటులో ఉండటం లేదు. వర్షాకాలంలో వరదలు, వేసవిలో నీటి మట్టం తగ్గిపోవడం వంటి పరిస్థితులు నౌకాయానానికి ఆటంకంగా మారుతున్నాయి. ఈ సమస్యకు తరచూ పూడికతీయడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. నదుల ప్రవాహ స్వభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, పూడిక నిర్వహణ, నదీ తీరాల స్థిరీకరణ, అవసరమైన చోట నౌకాయానానికి అనువైన నీటి మట్టాన్ని నిర్వహించే చర్యలను చేపట్టాలి. ఇందుకోసం అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ, జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో పాటు నౌకాయానానికి అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కూడా సమాంతరంగా జరగాలి. దేశంలో ప్రకటించిన 111 జాతీయ జలమార్గాల మొత్తం పొడవు 20 వేల కిలోమీటర్లకు పైగా ఉంది. జలమార్గాల అభివృద్ధి అంటే కేవలం నదులలో నౌకలు నడపడం మాత్రమే కాదు. ఆధునిక సరుకు టెర్మినళ్లు, గిడ్డంగులు, శీతల నిల్వ కేంద్రాలు, కంటైనర్ నిర్వహణ సదుపాయాలు, డిజిటల్ నౌకాయాన వ్యవస్థలు, రాత్రి నౌకాయాన సౌకర్యాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఇప్పటికే జాతీయ జలమార్గం-1, జలమార్గం-2లో అమలులో ఉన్న రివర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఇతర జాతీయ జలమార్గాలకు కూడా విస్తరించాలి. దీంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా సామర్థ్యం, సమయపాలన, విశ్వసనీయత కూడా మెరుగుపడుతుంది. జలరవాణా విస్తరణ పర్యావరణ పరిరక్షణతో సమతుల్యంగా సాగాలి. గంగా డాల్ఫిన్ వంటి అరుదైన జలచరాల మనుగడకు భంగం కలగకుండా ప్రతి జలమార్గ ప్రాజెక్టుకు శాస్త్రీయ పర్యావరణ ప్రభావ అంచనా తప్పనిసరిగా నిర్వహించాలి. అదే సమయంలో ద్రవీకృత సహజ వాయువు, విద్యుత్, హరిత హైడ్రోజన్ వంటి పరిశుభ్రమైన ఇంధనాలతో నడిచేనౌకలను ప్రోత్స హించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించవచ్చు. ఈ లక్ష్య సాధ నలో ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తోంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, విమానా శ్రయాలు, జలమార్గాల ప్రణాళికలను ఒకే డిజిటల్ వేదికపై సమన్వయం చేయడం ద్వారా మౌలిక సదుపాయాల అభి వృద్ధిలో సమగ్ర దృష్టిని తీసుకువచ్చే ప్రయత్నం జరుగు తోంది. అయినప్పటికీ, భూసేకరణలో జాప్యం, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం వంటి పరిపాలనాపరమైన సవాళ్లు ప్రాజెక్టుల అమ లును ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల మౌలిక సదుపా యాల అభివృద్ధితోపాటు సింగిల్‌విండో అనుమతులు, వ్యా పార సరళీకరణ, వేగవంతమైన నిర్ణయవ్యవస్థలను కూడా సమాన ప్రాధాన్యంతో అమలుచేయాలి. భారీమౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్య నమూనాలను మరింత సమర్థంగా అమలు చేయడంతోపాటు బ్లూబాండ్లు, హరిత ఆర్థిక వనరులు, ప్రపంచబ్యాంకు వంటి అంతర్జాతీయసంస్థల



శుక్రవారం మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఏపి

>> శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్థలు ఉన్నాయి. కేవలం ఒకే సంస్థ మొత్తం భారతదేశాన్ని కలుపుతోంది. అదే మన రైల్వే సంస్థ. మన జీవిత ప్రయాణంలో ఎప్పుడో ఒకప్పుడు రైల్వే ప్లాట్‌ఫామ్‌పై వేచి చూసి ఉంటారు, రైలు కిటికీలోంచి బయటకు చూసి ఉంటారు లేదా భారతీయ రైల్వేలో ఒక ముఖ్యమైన ప్రయాణం చేసి ఉంటారు. అందుకే భారతీయ రైల్వే కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అది భారతదేశ జాతీయ సమైక్యత, సమగ్రతకు ఒకగొప్ప సాధనం. దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ గారు రైల్వే వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

**దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలి:** గతంలో దశాబ్దాల తరబడి భారతీయ రైల్వేలు రద్దీగా ఉండే స్టేషన్లు, ఆలస్యమయ్యే రైళ్లు, పాతబడిన మౌలిక సదుపాయాలకు మారుపేరుగా ఉండేవి. నేడు, ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు వందే భారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ భద్రతా సాంకేతికత, 100 విద్యుదీకరణ, ఆధునిక సరుకు రవాణా కారిడార్లు, ఆధునీకరించిన రైల్వే స్టేషన్లు, హైడ్రోజన్ ఆధారిత రైళ్ల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోంది. ఇది సాధారణ ఆధునీకరణ మాత్రమే కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతీయ రైల్వేల్లో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. ఇది ఒక రైల్వే విప్లవం. దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలనేది ప్రధాని మోదీ ఆలోచన. నరేంద్ర మోదీ నాయకత్వంలో, రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ దార్శనికతతో, భారతీయ రైల్వే చరిత్రలోనే అతిపెద్ద ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ భారతదేశానికి హైస్పీడ్ రైలును తీసుకువస్తూ, ప్రపంచ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలను నిర్మించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని నిరూపిస్తోంది. మన మంగళగిరి రైల్వేస్టేషన్ లో ఎక్కువ రైళ్లు ఆగేలా చూడాలని ఈ సందర్భంగా పెమ్మసానిని కోరుతున్నా.

**దక్షిణ భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం:** రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలి. ఈ రోజు పెద్దఎత్తున మనం ప్రజారాజధాని అమరావతిని అభివృద్ధి చేసుకుంటున్నాం. అమరావతిలో కేవలం భవనాలు నిర్మించడమే కాదు ఎయిర్, రోడ్డు కనెక్టివిటీ, రైలు కనెక్టివిటీ అనేది చాలా ముఖ్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మూడింటినీ అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఒక ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్ వర్క్ ఏర్పాటుచేసే దిశగా ముందుకు వెళ్తున్నారు. 2019 నుంచి 2024 వరకు అభివృద్ధి నిలిచిపోయింది. అమరావతి పనులు నిలిపివేశారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పెద్దఎత్తున అమరావతి పనులు పరిగెత్తిస్తున్నారు. అమరావతిని గ్లోబల్ సిటీగా తయారుచేయాలనేది మనందరి లక్ష్యం. 60 ఏళ్ల వెనుకబడ్డ హైదరాబాద్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకున్నాం. అలాంటిది 2014లో కట్టుబట్టలతో మెడపట్టి బయటకు గెంటేశారు. ఈ రోజు హైదరాబాద్ ను చూసి అసూయ పడుతున్నా, ఆ అసూయ నాలో కసిపెంచింది.



# నీట్ ఫలితాల్లో ఆలిండియాలో అగ్రస్థానంలో శ్రీచైతన్య

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య విద్యార్థిదే

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** శుక్రవారం విడుదలైన నీట్- 2026 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్,3వ ర్యాంక్, 9వ ర్యాంక్ తో పాటు ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10 లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది.ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ ఆర్యన్ గుప్త, 3వ ర్యాంక్‌ను ఉపలక్ శ్యాగోయల్, 9వర్యాంక్ గౌరవ్ సింగ్‌తోపాటు ఆలిండియా 5వ ర్యాంక్ బురా సాయి శరన్, 6వ ర్యాంక్ కె హనీష్ సాధించిన విద్యారునతలు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కావడం గమనార్హం. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10లోపు 3 ర్యాంకులు, 20 లోపు 6 ర్యాంకులు.50 లోపు 12 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 84 ర్యాంకులు, కేటగిరి ర్యాంకుల్లో 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 67 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ...."నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్ 2026లో ఎన్ని సవాళ్లు ఎదురైనా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా ఫీల్ అవుతున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.

# సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

## నెలరోజుల్లోనే సర్క్యులర్ జారీ: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే ధ్యేయంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విజయవంతంగా కొనసాగిస్తున్న న్యూఢిల్లీ పర్యటనలో మరో కీలక అడుగు పడింది.రెండో రోజు పర్యటనలో భాగంగా మధ్యాహ్నం కేంద్ర సాంస్కృతికశాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్‌తో మంత్రి భేటీ అయి ఏపీ సాంస్కృతిక రంగానికి మహర్దశ చేకూర్చే 5 అత్యంత కీలకమైన పెండింగ్ ప్రతిపాదనల నివేదికను సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వ నిరంతర ప్రత్యేక ఫాలోఅప్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి వివేక్ అగర్వాల్ అత్యంత సానుకూలంగా స్పందించారు. వీటికి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి నెల రోజుల్లోనే స్పష్టమైన రూపాన్ని తీసుకువస్తామని, త్వరలోనే అధికారిక సర్క్యులర్‌ను జారీ చేస్తామని మంత్రి కందుల దుర్గేష్‌కు కేంద్ర కార్యదర్శి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ పరిణామాల పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ త్వరలోనే రాష్ట్ర సాంస్కృతిక రంగానికి మహర్దశ రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

# సిఎం చంద్రబాబు అధ్యక్షతన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** "కేంద్ర ప్రాయోజిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా సమగ్ర కార్యాచరణ రూపొందించుకుని కృషి చేయాలని టీడీపీ ఎంపీలకు సీఎం ఆదేశించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో మన పార్టీ స్టాండ్‌కు అనువుగా వ్యవహరించండి,ఎన్డీఏ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణపై చర్చ జరిగింది. అమరావతిలో మౌలిక సౌకర్యాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణపై చర్చించారు. గోదావరిపెన్నా నదుల అనుసంధాన ప్రక్రియ, కార్యాచరణపై చర్చ జరిగింది. రాయలసీమకు సాగునీటి కోసం గోదావరిపెన్నా అనుసంధానంపై చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సౌకర్యాలు, రైల్వే భూముల కేటాయింపుపై చర్చించారు. రైల్వే జోన్ పూర్తిస్థాయి కార్యకలాపాల ప్రారంభంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో నూతన పెట్రోలియం రిఫైనరీల ఏర్పాటుపై చర్చించారు. పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, భారీ పరిశ్రమలతో ఉపాధి కల్పనపై చర్చ జరిగింది. సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం, ఫేక్ న్యూస్ కట్టడిపై చర్చించారు. వ్యవస్థలపై జరుగుతున్న దాడుల అంశం పార్లమెంటులో ప్రస్తావనపై చర్చించారు. ఎంపీలు లేవనెత్తిన సమస్యలు, కేంద్రం దృష్టికి తేవాల్సిన అంశాలపై చర్చించారు. చట్ట సవరణలు, కొత్త బిల్లుల పట్ల పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు, ఎస్ఐఆర్ అంశాలపై చర్చించారు.అయోధ్య విరాళాలు, సభలో చర్చించాల్సిన ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రతి బిల్లుకు మద్దతు ఉండాలన్నారు.ఆక్వా, పొగాకు రైతు సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీ లావు పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మహిళలపై వ్యక్తిత్వ హననాన్ని టీడీపీ సీరియస్‌గా తీసుకుంది. పార్లమెంట్ వేదికగా గళమెత్తుతాం. షెల్ కంపెనీలు పెట్టి మోసగించే అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయం అంశం చర్చించాం" అని ఎంపీ లావు పేర్కొన్నారు.

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త

>> ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం రూ.40వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం అని సీఎం వివరించారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబులు కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**అర్హులైన ప్రతి గడపకు బ్యాంకులు : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్:** దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చిరుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (దీదిదితీ) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మినారాయణ, జి వి ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, ఎరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ మరి రాజశేఖర్ తో పాటు బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# హైడ్రోజన్ రైలు

>> వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శనమని కొనియాడారు. ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి. పర్యావరణహితంగా నమో గ్రీన్‌రైలు పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

# 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

>> విద్యకు ఎంతో సాయంగా నిలవనుంది. గతసారి పట్టణ ప్రాంతాల అంగన్ వాడీలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశారు. ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వేలమందికి పైగా అంగన్ వాడీ కార్యకర్తల పిల్లల చదువులకు తల్లికి వందనం పథకం కింద మూలధనం అందనుంది. 1 నుంచి 12వతరగతి వరకు విద్యనభ్యసించే 67,47,190 మంది విద్యార్థులకు సంబంధించి 42,70,802 మంది తల్లుల ఖాతాలో రూ.10,120 కోట్లను ప్రజాప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ కేవలం ఒక్కరికే డబ్బులు ఇచ్చేవారు. ఈ వివక్షాపూరిత విధానానికి ముగింపు పలికిన కూటమి ప్రభుత్వం చదువుకునే ప్రతిబిడ్డకు తల్లికి వందనం పథకం అందుతోంది. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు పడనివారికి నెలాఖరు నాటికి క్లియర్ చేయాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి ఏడాది అడ్మిషన్లు పూర్తి కాని లేదా ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి కాని లబ్దిదారులకు ఆగస్ట్ లో నిధులు విడుదల చేయనున్నారు. తల్లికి వందనం పథకం కింద అర్హులైన వారి వివరాలను మనమిత్ర, లీప్ యాప్ ల ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

# విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు

**విజయవాడ,జులై17, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ రఘునందన్ తెలిపారు. 15 బెడ్లతో అధికారులు ఐసీయూ ఏర్పాటు చేశారన్నారు. కొవిడ్ కిట్లు, ఔషధాలు, ఆక్సిజన్ సిలిండర్లు, 10 మంది వైద్యుల బృందం, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. కొవిడ్ లక్షణాలు ఉంటే టెస్టింగ్ చేసుకోవాలని సూచించారు. జీజీహెచ్ నుంచి ఇప్పటివరకూ 46 శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామని అన్నారు.46 మందిలో ఎవరికీ కొవిడ్ పాజిటివ్ రాలేదు రఘునందన్ పేర్కొన్నారు.ఇక ఎన్టీఆర్.కృష్ణా,గుంటూరు.ఏలూరు జిల్లాల పరిధి గ్రామాలల్లో పలువురు కొవిడ్ లక్షణాలతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో అటువంటి వారు వైద్యపరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలుగా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో మరో 5రోజులు వర్ష సూచన

**విజయవాడ,జులై17.ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్యబంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతుంది. రాగల 24 గంటల్లో ఒడిశాలో ఒకట్రెండుచోట్ల వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఉత్తరకోస్తాలో కొన్నిచోట్ల, కోస్తాంధ్రలో ఇవాళ, రేపు తేలి కపాటి జల్లులు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# బ్రిటన్ కొత్త ప్రధాని

>> ఆండీ బర్న్‌హామ్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాజు ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానం అందుకోనున్నారు.

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

>> సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది జనవరి ఏప్రిల్ మధ్య కాలంలో రొయ్య మేత ధరలు భారీగా పెరిగాయని ఫలితంగా ఉత్పత్తి వ్యయం 20 శాతం కంటే ఎక్కువగా పెరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేష్

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలికిన మంత్రి లోకేష్

**విజయవాడ.జులై17,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్రఆర్థికశాఖ మంత్రినిర్మలా సీతారామన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్వాగతంపలికారు. పల్నాడు జిల్లా నర్సరావుపేటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగారుణమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ముందుగా ఉండవల్లి నివాసానికి చేరుకున్న నిర్మలకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు.



# డి.సిఎం పవన్‌ను పరామర్శించిన ఉపసభాపతి

**విజయవాడ.జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం సాయంత్రం ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు , పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు, నిర్మాతలు, న్యాయవాదులు, మీడియా సంస్థల నిర్వాహకులు కలిసి పరామర్శించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ కలిసిన వారిలో శాసనసభ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, జనసేన నేతలు తాతంశెట్టి నాగేంద్ర, గంజి చిరంజీవి, ప్రముఖ నిర్మాత నవీన్ ఎర్నేని, ప్రముఖ న్యాయవాది అశ్విన్ కుమార్, మహా న్యూస్ సీఎండీ మారెళ్ల వంశీకృష్ణ, ప్రైమ్ 9 సీఎండీ బండి రఘువీర్ శ్రీనివాస్, సీఈఓ వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# 75 'అమృత్ స్టేషన్లు

>> నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 యేళ్లలో భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణలో రూ.40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా అనుసంధానం కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కొత్త స్టేషన్ భవనం, విశాలమైన నిరీక్షణ మందిరాలు, ఆధునిక సూచిక బోర్డులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు,దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి నట్లు చెప్పారు. తెలంగాణలోని ఇతర అమృత్ స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

>> సోషల్‌మీడియా వంటి సాధనాలు కూడా ఇపుడు విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చాయయన్నారు. సమాచారలోపం లేకుండా ఎన్నికల అధికారులు స్పష్టమైన సమచార వ్యాప్తికి కృషిచేయడంలో కీలకంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆరురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విశేషమైన పోలింగ్‌శాతం నమోదయిందని అన్నారు.



ఆర్యన్ గుప్తా గౌరవ్ సింగ్ కార్తీక్ చౌదరి క్రిష్ గుప్తా

## నీట్2026 ఫలితాల్లో రికార్డులతో

# కొనసాగిన నారాయణ విజయ పరంపర!

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన రీ నీట్-2026 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆర్యన్ గుప్తా 1 వ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించాడు. అలాగే గౌరవ్ సింగ్ 9 వ ర్యాంక్, క్రిష్ గుప్తా 15వ ర్యాంక్, కార్తీక్ చౌదరి 16వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితోపాటు 22,30, 31, 35, 39, 50, 56, 58, 71, 72, 76, 78, 79, 97 వంటి 100లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 49 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 2, 3, 3, 9, 9, 11,12 వంటి 12 లోపు 9ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు, 1000 లోపు 163 ర్యాంకులు సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూరనారాయణ, పి.శరణినారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యార్థులు ఎదుర్కోబోయే సవాళ్లను ముందే గుర్తించి, వారిని డిజిటల్ యుగంలో విజేతలుగా నిలిపేందుకు నారాయణ విద్యాసంస్థ అందరికంటే ముందుగానే నడుం బిగించిందన్నారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి ప్రతి విద్యార్థిని నీట్‌కి రెడీ చేసేందుకు సమగ్ర డిజిటల్ ఈకో సిస్టమ్‌ను ఆవిష్కరించిట్లు తెలిపారు. నీట్ 2027 నుండి రాబోతున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షా (సీబీటీ) విధానాన్ని విద్యార్థులు సులభంగా అలవాటు చేసుకునేలా ఎన్‌లెర్న్ డిజిటల్ ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ సాయంతో విద్యార్థుల చదువులోని బలాలు, బలహీనతలను విశ్లేషించి, వారికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు డైరెక్టర్ పి. శరణి నారాయణ మాట్లాడుతూ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో సీబీఎస్ఈ వారు తయా రుచేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. జాతీయస్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి

>> 200కుపైగా చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ్యునిగా చివరిశ్వాస వరకూ చేనేతల అభ్యున్నతికి ప్రగడ కోటయ్య శ్రమించారు. కోటయ్య సేవలను కొనియాడతూ ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రజాబంధుగా నామకరణం చేసి సత్కరించారు. 1915, జూలై 26న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించిన ప్రగడ కోటయ్య 1995 నవంబరు 26న తుది శ్వాస విడిచారు. ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. నేతన్నలు ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## వారం - వర్జ్యం

18-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పునర్వసు కార్తె
పంచమి రా.3.45
పూర్వఫల్గుణి సా.6.06
వర్జ్యం : రా.1.21-రా.2.58
దు.తె.5.43-ఉ.7.23
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఒకానొక శుభకార్యమును ఖరారుచేస్తారు.

**వృషభం:** తనఖాలు విడిపిస్తారు. ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి.

**మిథునం:** విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**సింహం:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చెందుతాయి.

**కన్య :** వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత కలిగి ఉండండి. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగి వుంటారు.

**తుల :** మాట పట్టింపులతో ఎంతోకాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీ వారెవరో, మీకు అపకారం చేసేవారెవరో స్పష్టంగా తెలుస్తుంది.

**ధనుస్సు:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. శుభవార్తలు అందుకుంటారు. ఆస్తివివాదాలు తీరుతాయి.

**మకరం :** కోర్టుకేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంతానం కోసం అధికంగా ఖర్చుచేస్తారు. ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వడవులలో హెూదాలు లభించటానికి సహాయపడుతుంది.

**మీనం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులతో కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వి.కోటలో కేంద్రమంత్రి కుమారస్వామి

- పీఠాధిపతితో కలిసి కెంపెగౌడ విగ్రహావిష్కరణ



**వి.కోట, జులై 17 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి శుక్రవారం వి.కోటలో పర్యటించారు. స్థానికంగా వక్కలిగర సంఘం ఏర్పాటు చేసిన కెంపేగౌడ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి హాజరయ్యారు. ఆది చుంచనగిరి పీఠాధిపతి శ్రీనిర్మలానందనాథ స్వామీజీతో కలిసి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో మహిళలు పెద్దఎత్తున కలశాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగసభలో వక్కలిగర కులస్తులను బీసీలుగా గుర్తించాలని సంఘం నేతలు కోరారు. అంతకుముందు కేంద్ర మంత్రికి సరిహద్దుల్లోని సుందరపాళ్య గ్రామం వద్ద ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, సంఘం నేతలు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## డ్రోన్ పైలట్ శిక్షణ విజయవంతం



**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతలు, భారీ బందోబస్తు, నేరాల నియంత్రణ ట్రాఫిక్ నిర్వహణతోపాటు విపత్తు సహాయక చర్యల్లో డ్రోన్ సాంకేతికత వినియోగానికి మరింత బలం చేకూరుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. 12 రోజుల సమగ్ర శిక్షణ పూర్తి చేసి థియరీ, ప్రాక్టికల్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన పోలీసు సిబ్బందికి శుక్రవారం అధికారిక డిజిసిఎ రిమోట్ పైలట్ లైసెన్సుల ప్రదానం జరిగింది. ప్రజలకు మరింత సమర్థవంతమైన, సాంకేతికతతో కూడిన పోలీసు సేవలు అందించేందుకు నైపుణ్యాలను పెంపొందించిన పోలీసు సిబ్బంది, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు డ్రోన్ పైలట్ లైసెన్సులు, సర్టిఫికెట్ల ప్రదానం చేశారు.

## కుమారుడిని కొట్టి చంపిన తండ్రి

### మచిలీపట్నం మంగినపూడి బొట్లవానిపాలెంలో దారుణం

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం మంగినపూడి బొట్లవానిపాలెంలో దారుణం చోటుచేసుకుంది. క్షణికావేశంలో కర్రతో కొట్టి కుమారుడిని తండ్రి చంపేశాడు. రామ్మోహనరావు అనే వ్యక్తి కుమారుడు కల్యాణ్‌చక్రవర్తి తల్లితో ఘర్షణ పడ్డారు. అమ్మను దూషిస్తూ కొట్టబోయాడు, ఇది గమనించిన రామ్మోహనరావు కుమారుడికి భార్యకు మధ్య వివాదంలో సర్దిచెప్పేందు ప్రయత్నించాడు. అయితే ఆతను తండ్రికి ఎదురుతిరగడంతో వీరావేశంతో పక్కనే ఉన్న కర్ర తీసుకుని కుమారుడిని కొడతానని బెదిరించారు. అయినప్పుడు ముందుకు దూసుకుని రావడంతో కల్యాణ చక్రవర్తిపై రామ్మోహనరావు కర్రతో తలపై కొట్టాడు. బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై కల్యాణచక్రవర్తి మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకుని పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.

## పెనుమూరులో పారిశ్రామిక వాడ ఏర్పాటు

### సిఎం మాజీ అధికార ప్రతినిధి ఎన్‌బి సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి

**చిత్తూరు(హెల్త్), జులై 17 ప్రభాతవార్త:** పెనుమూరు మండలంలో వంద ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర తెలుగుదేశం మాజీ అధికార ప్రతినిధి ఎన్‌బి సుధాకర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్‌బి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సమర్పించిన లేఖను పత్రికలకు విడుదల చేస్తూ పెనుమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరపల్లి, చార్వాకానిపల్లె సర్వేనెం.1లో సుమారు 50 ఎకరాల ప్రభుత్వ గుట్ట పోరంబోకు భూమి అందుబాటులో ఉందని, అలాగే ఈ భూమి పరిసరాల్లోని రైతుల నుండి మరో 50 ఎకరాలను పిపిపి విధానంలో సమీకరించుకునే అవకాశం ఉందన్నారు. పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్న స్థలం పెనుమూరు-చిత్తూరు రహదారికి కేవలం ఒక కిలోమీటరు దూరంలో మాత్రమే ఉందని, అలాగే దాసరపల్లి చెరువు, ఈతమాకుల చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా పారిశ్రామిక అవసరాలకు నీటి వనరులు సమకూర్చవచ్చునని, అవసరం అయితే ఎత్తిపోతల జలాశయం నుండి నీటిని సరఫరా చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. పెనుమూరులో పారిశ్రామికవాడ ఏర్పాటైతే పెనుమూరుతో పాటు వెదురుకుప్పం, ఎస్‌ఆర్‌పురం, పాకాల, పూతలపట్టు మండలాల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని, అలాగే పులిగుండు పర్యాటక కేంద్రం, గోవిందుని కొండ వంటి ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

## మోదీ విధానాలతోనే ఆర్థిక సంక్షోభం




**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిద్ధాంతపరమైన, చైతన్యవంతమైన ఉద్యమాలను నిర్మించాలని ఇందుకోసం కమ్యూనిస్టు కార్యకర్తలు మార్క్సిజంపై మరింత అవగాహన పెంచుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి. హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్లే ఇండియాలో తీవ్ర ఆర్థిక సంక్షోభం తలెత్తిందని ధ్వజమెత్తారు. అమరావతిని హైందవ రాజధాని చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అనడం అత్యంత హాస్యాస్పదమని దుయ్యబట్టారు. తిరుపతి జిల్లా సిపిఐ శాఖ కార్యదర్శుల మూడు రోజుల సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవనంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు హరినాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలు మరింత నిబద్ధతతో ముందుకు సాగుతూ, స్థానిక సమస్యలతో పాటు సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై హరినాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడికి మోడీ దాసోహం కావడం వల్లే దేశంలో ఆర్థిక సంక్షోభం తలెత్తిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భూకబ్జాలు, అవినీతి విపరీతంగా పెరిగాయని, అవినీతి వికేంద్రీకరణ అయిపోయిందని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇందుకు పరాకాష్టగా మారారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై చైతన్యవంతమైన ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో సిపిఐ నేతలు ఏ. రామానాయుడు, పి. మురళి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి

- ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా బాధ్యులపై కఠిన చర్యలు
- కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్క్‌ఫోర్స్ సిద్ధంచేయాలి
- ఐటిఐలను పరిశ్రమలతో అనుసంధానించి స్కిల్ గ్యాప్ భర్తీచేయండి
- ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో ఫ్యాకల్టీ భర్తీ ప్రక్రియలో విశ్వవిద్యాలయాలు, వైస్ చాన్సలర్లు అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి. భర్తీప్రక్రియలో ఎటువంటి ఉల్లంఘనలు, ఆరోపణలు తలెత్తినా బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల పరిధిలో అధ్యాపక పోస్టుల కోసం 1,90,509 అప్లికేషన్లు రాగా, వాటిలో 1,51,836 దరఖాస్తులు అర్హమైనవిగా నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. ఎలిజిబిలిటీకి సంబంధించి గ్రీవెన్స్‌ను ఈనెల 21 వరకు స్వీకరించి, 27న అర్హుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఇంటర్వ్యూ ప్రక్రియను సైతం పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా చూడాలి, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ప్రైవేటు యూనివర్సిటీల అనుమతులకు సంబంధించి విధివిధానాలు, వివిధకోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి సెట్ల నిర్వహణ పురోగతిపై చర్చిస్తూ సకాలంలో అడ్మిషన్లు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు వర్సిటీలకు అనుమతులు ఇచ్చే సమయంలో యుజిసి నిబంధనలను పాటించాలని స్పష్టంచేశారు.

**జాబ్ మేళాల ద్వారా 1.37లక్షల మందికి ఉద్యోగాలు**

ఇక సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి సమీక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1.37లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. యువతకు మరింత సౌలభ్యంగా ఉండేలా జాబ్ మేళాలను నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి ఐటిఐని పరిశ్రమలకు అనుసంధానించి, యువత నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన వర్క్ ఫోర్స్ తయారు, స్కిల్ గ్యాప్ భర్తీపై నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి 81 ఆపరేషనలైజ్ ఇండస్ట్రీ అకడమిషియా పార్టనర్ షిప్స్‌ను సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లా కేంద్రాల్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ ఆధ్వర్యాన రూ.94కోట్లతో ట్రైనింగ్ సెంటర్ల నిర్మాణానికి డిజైన్లు సిద్ధమైనట్లు అధికారులు తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను యువతకు ఉపయోగకరంగా తీర్చిదిద్ది, వచ్చేనెలలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఎన్ రోల్ మెంట్ ఆధారంగా మొదటి సంవత్సరం నుంచే వివిధ ఉద్యోగాలు, వాటికి కావాల్సిన స్కిల్స్ సమాచారం, కెరీర్ గైడెన్స్ వివరాలతో నైపుణ్యం పోర్టల్ ద్వారా అప్ డేట్స్ వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి విద్యార్థికి స్కిల్స్ పై అవగాహన కల్పించడమేగాక ఆన్‌లైన్‌లో స్కిల్ పాస్ పోర్టు అందిస్తామని తెలిపారు. కళాశాల నుంచి చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ప్లేస్ మెంట్ లభించేలా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో 169 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఫలితాల సాధనే అంతిమ లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్ర ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ సిఇఓ గణేష్‌కుమార్, సీడాప్ సిఇఓ నారాయణస్వామి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. విజయభాస్కర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కుప్పం మున్సిపాలిటీకి రెండో ర్యాంకు

- ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ
- నిత్యం ఇళ్ల నుంచి ఇ-ఆటోలతో చెత్తసేకరణ



కుప్పం మున్సిపాలిటీ స్వర్ణకుప్పం - స్వచ్ఛకుప్పం ఆర్చ్

**కుప్పం, జులై 17 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో 'ఆపరేషన్ క్లీన్‌స్వీప్' కార్యక్రమంలో రెండో ర్యాంకు లభించింది. 50 వేల జనాభా లోపల ఉన్న అర్బన్ లోకల్ బాడీస్(యుఎల్‌బి) కేటగిరీ 1 విభాగంలో ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమంను నెల రోజుల పాటు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చూపడంతో కుప్పం మున్సిపాలిటీ రెండో ర్యాంకు సాధించింది. మొదటి ర్యాంకును ఉయ్యూరు, మూడో ర్యాంక్‌ను నిడదవోలు మున్సిపాలిటీ సాధించింది. అలాగే 50వేలకు పైబడి 3లక్షల దాకా జనాభా ఉన్న కేటగిరీ 2 విభాగంలో మొదటి స్థానంలో మచిలీపట్నం, ద్వితీయ స్థానంలో మదనపల్లి, తృతీయ స్థానంలో విజయనగరం మున్సిపాలిటీలు నిలిచాయి. 3లక్షలకు పైబడి జనాభా కలిగిన కేటగిరీ 3 విభాగంలో మొదటి స్థానంలో మంగళగిరి -తాడేపల్లి, రెండోస్థానంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్, మూడో స్థానంలో నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ నిలిచాయి. కాగా మున్సిపాలిటీల్లో నెలరోజుల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పగలు రాత్రి పారిశుద్ధ్య పనులు:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పాన్ని స్వర్ణ కుప్పం - స్వచ్ఛకుప్పంగా మార్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపటి ్టంది. కుప్పం మున్సిపాలిటీలో ఉదయం, రాత్రిపూట సైతం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. దీనికితోడు ఇ-ఆటోల ద్వారా నిత్యం ప్రజల ఇళ్ల వద్ద నుంచి తడి, పొడి, హానికర చెత్తలను పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన వ్యర్థాల ద్వారా చెత్తనుంచి స ంపద తయారీ కేంద్రానికి తరలిస్తున్నారు. ఇటీవలే 20వేల టన్నులకుపైబడిన చెత్తను డంపింగ్‌యార్డు నుంచి తొలగించి అక్కడ ఉద్యానవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీనికితోడు మున్సిపాలిటీలో వ్యర్థాల సేకరణకు గాబ్లర్ లిట్టర్ వాహనంను సైతం గత నెలలోనే అందుబాటులో తెచ్చారు. దీనికితోడు కా ంపాక్టర్ వాహనాలను సైతం వినియోగిస్తున్నారు. కుప్పంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు ఇ-సైకిళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో ఒకేసారి 5555 ఇ-సైకిళ్లను పంపిణీ చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సైతం సాధి ంచిన విషయం విదితమే. ఇ- సైకిళ్ల తయారీ సంస్థ అయిన ఇ - మోటరాడ్ సంస్థ కుప్పంలో త్వరలోనే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను 30కోట్లతో ఏర్పాటు చేయబోతోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలతో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కుప్పం మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవ చూపి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడం విశేషం.

## ఆగస్టు 9న గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగస్టు 9న గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. "గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు జరగాలి. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలి. గిరిజన ఆచారాలు, జీవన విధానం చాటేలా ప్రదర్శనలు ఉండాలి. గిరిజన ప్రాంతాలు, విద్యా సంస్థల్లో గిరిజన దినోత్సవం గురించి వివరించాలి. గిరిజనుల భూములకు ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోంది. గిరిజన హక్కులు, సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష ్యం" అని మంత్రి సంధ్యారాణి

## తిరుపతిలో క్వాంటమ్ టెక్నాలజీస్‌పై అవగాహన



**తిరుపతి, జులై 17ప్రభాతవార్త ప్రతినిధి:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ,అమరావతి క్వాంటమ్ వ్యాలీ సంయుక్త ఆధ్వర్యంలో ధృతి హాల్ లో క్వాంటమ్ టెక్నాలజీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతున్న క్వాంటమ్ సాంకేతికతలపై అవగాహన పెంపొందించి, పరిశోధన ఆవిష్కరణల దిశగా వారిని ప్రోత్సహించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యంగా మారింది. వేదికపై ఆచార్య మల్లికార్జున, డాక్టర్ వెంకటకృష్ణ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ సలహాదారుడు వెంకటస్వామి తాడికొండ, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సిఇఒ వెంకటేశ్వర్లు కేశినేని పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు కేసినేని మాట్లాడుతూ సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలు, ఆశయాలను వివరించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతికత ఆధారిత అభ్యాసాన్ని పెంపొందించేందుకు సైన్స్ సిటీ కృషి చేస్తోందని తెలిపారు.

వాస్తవ జీవిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విద్యార్థులకు సమస్యా ప్రకటనలతో హ్యాకథాన్‌లు.. నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏ సమస్యనైనా పరిష్కరించడానికి ముందు "ఎందుకు" అనే ప్రశ్నకు సమాధానం కనుగొనడం అత్యంత ముఖ్యమని, అనంతరం ఏమిటి ఎప్పుడు ఎలా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. సుస్థిర అభివృద్ధికి సాంకేతికతను వినియోగించాలని, ఇప్పటికే ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచి స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

అలాగే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. వెంకటస్వామి తాడికొండ క్వాంటమ్ టెక్నాలజీస్‌పై సమగ్రంగా అవగాహన కల్పించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్యూబిట్స్, సూపర్‌పోజిషన్ ఎంటాంగిల్‌మెంట్, క్వాంటమ్ ఎరర్ కరెక్షన్ వంటి ప్రాథమిక భావనలను వివరించి, సంప్రదాయ కంప్యూటింగ్ పరిమితులను క్వాంటమ్ కంప్యూటింగ్ ఎలా అధిగమిస్తుందో వివరించారు. సంక్లిష్ట శాస్త్రీయ, పారిశ్రామిక సమస్యల పరిష్కారంలో క్వాంటమ్ సాంకేతికతల ప్రాధాన్యతను వివరించి, సైబర్ భద్రత, ఆరోగ్యరంగం, కృత్రిమ మేధస్సు, కమ్యూనికేషన్, దేశ సాంకేతికాభివృద్ధిలో వాటి భవిష్యత్ వినియోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## పంటల బీమాతో రైతులకు ఆర్థిక భరోసా

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త:** రైతులందరూ పంటల భీమా పథకంలో చేరాలని ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పంటనష్టం వాటిల్లితే ఈపథకం ఆసరాగా ఉంటుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా రైతులకు సూచించారు. విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యాన, సహకార, బ్యాంకింగ్, భీమా సంస్థల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. పంటలభీమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో పంటలకు నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున ఫసల్‌భీమా యోజన పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులందరూ ఈపథకంలో నమోదు చేయించుకోవాలని హితవు పలికారు.

## ఎఐ నిపుణులకు భారీ డిమాండ్

### ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం(కృష్ణా), జులై 17 ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నిపుణులకు అధిక డిమాండ్ ఉందని గన్నవరం యువత ఈ అవకాశాన్ని వినియెగించుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. కేసరపల్లి గ్రామంలో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఐఎస్‌ఎస్‌సిఐ) సహకారంతో ఏఐ ఉచిత శిక్షణా కేంద్రం యువకేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను శుక్రవారం ఫ్లి 4వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావుతో కలిసి యార్లగడ్డ ప్రారంభించారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ స్వర్ణగ్రామం భవనాన్ని అభివృద్ది చేసి హెచ్‌సిఎల్ ఫౌండేషన్‌కు అప్పగించామని, వారు కోటిరూపాయల వ్యయంతో కే ంద్రాన్ని ఏర్పాటు చేయటంతోపాటు కేంద్రం నిర్వహణ కోసం హెచ్‌సిఎల్ ప్రతిఏటా రూ.80లక్షలు ఖర్చుచేయనుందన్నారు.


## సాగునీటి పారుదలకు అడ్డంకులు కలిగించిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టండి

- కోనసీమ జిల్లా ఎస్పీకి మంత్రి నిమ్మల సూచన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 17 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా ముక్కామల నడిపూడి కాలువ గట్టు ప్రాంతంలో రివిట్ మెంట్ (సీసీ వాల్) నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయ్యాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సాగునీటి కాలువల పర్యవేక్షణకు విచ్చేసిన ఆయన ముక్కామల, మొసలపల్లి సమీపంలో నిర్మిస్తున్న రిటైనింగ్వాల్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీరు విడుదల సమయంలో పనులు ఎందుకు ప్రారంభించారని సంబంధింత కాంట్రాక్టర్ను మంత్రి ప్రశ్నించారు. ఈ సమయంలో పనులు చేపట్టడం వల్ల వేలాది ఎకరాలలో సాగునీటి ఎద్దడి వచ్చి పంటలకు నీరు అందడంలేదన్నారు. దీనికి సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని సూచించారు.

అలాగే ఎవరి అనుమతితో పనులు చేపడుతున్నారని మంత్రి అధికారులు, కాంట్రాక్టర్ను ప్రశ్నించారు. దీంతో ఆర్‌అండ్‌బి శాఖ అనుమతితో పనులు ప్రారంభించామని చెప్పడంతో మంత్రి నిమ్మల కాంట్రాక్టర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ సంబంధం లేకుండా పనులు చేపడతారా అంటూ మండిపడ్డారు. అలాగే కాలువను సగం మూసివేయడంపై ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆరాతీశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ రాహుల్ మీనాతో ఆయన ఫోన్లో మాట్లాడారు. సంబంధిత శాఖ అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ పనులు చేపట్టి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాంట్రాక్టర్పై క్రిమినల్ కేసు నమోదు చేయ్యాలని ఎస్పీని ఆదేశించారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచెయ్యాలని సూచించారు. పనులు వద్ద మిషన్లు ఏర్పాటుచేసి ఫ్లడ్లైట్ల సాయంతో రాత్రి, పగలు పనిచేయ్యాలని సూచించారు. అధికారుల నిరక్ష ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.




**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శుక్రవారం సాయంత్రం తిరుమలలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం ఆలయ నాలుగు మాడ వీధుల్లో అత్యంత వైభవంగా పుష్ప పల్లకి సేవ ఊరేగింపు జరిగింది. రంగురంగుల, సువాసనలు వెదజల్లే వివిధ రకాల దేశీయ, విదేశీ పూలతో అలంకరించిన పల్లకిపై మలయప్పస్వామి ఉభయ దేవేరులతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆరు రకాల సంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల కట్ ఫ్లవర్లు కలిపి దాదాపు ఒక టన్ను పుష్పాలతో ప్రత్యేకంగా పల్లకీని అలంకరించారు. చిరుజల్లుల నడుమ వైభవంగా పుష్పపల్లకీ సేవ భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. అణివార ఆస్థానం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్‌ఒ మురళీకృష్ణ ఆలయ వర్గాలు, అర్చకులు పాల్గొన్నారు.

## రాగుల సేకరణకు ప్రభుత్వం ఆమోదం

- మంత్రి సవిత వినతికి స్పందించిన

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్



**పెనుకొండ, జులై 17 ప్రభాతవార్త:** సత్యసాయి జిల్లాతో పాటు రాష్ట్రంలోని రాగులు పండించిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2025-26 రబీ సీజన్‌కు సంబంధించిన మిగిలిన రాగుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాగుల సేకరణ గడువును 2026 జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి సవిత ఓ ప్రకటనలో తెలిపారు. రాగులు సాగు చేసిన రైతులకు తమ ఉత్పత్తిని ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతుల సమస్యను సానుకూలంగా పరిగణించిన మంత్రి నాదెండ్ల మనోహార్ అవసరమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రాగుల రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, ఇతర మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణయించిన గడువులోపు సమీప సేకరణ కేంద్రాలకు తమ రాగులను తీసుకువచ్చి విక్రయించుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన 5,000 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు అదనంగా, మరో 2,500 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు కూడా అనుమతి ఇచ్చింది. దీంతో మొత్తం 7,500 మెట్రిక్ టన్నుల రాగులను ప్రభుత్వం సేకరించనుంది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వారి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

18-7Pg9exHMNWJQEBPGOLRC:18-7Pg9exHMNWJQEBPGOLRC.qxd 7/18/2026 1:48 AM Page 1



# వర్జీనియా పొగాకు కొనుగోళ్లు పెంచండి

**● రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి ● కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టొబాకో బోర్డు చర్యలు తీసుకోవాలి**

**● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టొబాకో బోర్డును కోరారు. శుక్రవారం పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. విశ్వశ్రీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లు, రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెట్ పరిస్థితులు, కొనుగోళ్ల వేగవంతంపై విస్తృతంగా సమీక్షి ంచారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళ్లు గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డును కోరారు. ముఖ్యంగా, పొగాకు కొనుగోలు సంస్థలపై సమర్థవం తమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించే లా చర్యలు చేపట్టాలని టొబాకో బోర్డు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

అలాగే, తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు కూడా నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులకు మంత్రి ఆదేశించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టొబాకో బోర్డుతో సమన్వయం చేసుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా

# హాస్టల్ వార్డెన్లకు పదోన్నతులు

**సర్వీస్ రూల్స్ రూపకల్పన, ఉత్తర్వులు**

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పరితపిస్తున్న బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్ 2 వార్డెన్లకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ పదోన్నతులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై గ్రేడ్-2 వార్డెన్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సిఎం చంద్రబాబుకు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ఎపిపిఎస్‌సి ద్వారా నియాకమయ్యారు. సర్వీసు రూల్స్ లేకపోవడంతో, గ్రేడ్-1 వార్డెన్‌గా పదోన్నతి పొందే అవకాశం లేకుండా పోయింది. ఇదే విషయమై 2008 నుంచి సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పదోన్నతులు కల్పించాలని ఎన్నో పర్యాయాలు ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకొస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా తమ పదోన్నతుల కల మాత్రం తీరలేదు. ప్రమోషన్లు లేకుండానే పదవీ విరమణ చేస్తామనే ఆందోళన వారిని వెంటాడుతుండేది. ఇదే విషయమై సిఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. ప్రమోషన్ల కోసం గ్రేడ్-2 వార్డెన్లు ఎంతలా ఎదురు చూస్తున్నారో వివరించారు. ఈ నేపథ్యంలో గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లకు పదోన్నతుల కల్పించాలని సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. దీనివల్ల భవిష్యత్తులో గ్రేడ్-1 వార్డెన్లగా వారికి పదోన్నతులు కల్పించడానికి అవకాశం కలుగుతుంది.

ఉద్యోగంలో చేరిన నాటి నుంచి సీనియార్టీని పరిగణలోకి తీసుకుని పదోన్నతులు కల్పించనున్నారు. సర్వీస్ రూల్స్ రూపకల్పనతో పదోన్నతుల కల్పనలో తమకు అవకాశ ముంటుందని గ్రేడ్-2 వార్డెన్లు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. 18 ఏళ్ల నుంచి పదోన్నతులు లేకుండా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్‌గానే నిలిచిపోయిన 300 మందికిపైగా ఉద్యోగులకు ఎంతో ఉపశమనం కలిగించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తమ చిరకాల కోరిక నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు గ్రేడ్-2 వార్డెన్లు ధన్యవాదాలు తెలియజేశారు. జీవితాంతం తమ కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాయని సంతోషం వెలిబుచ్చుతున్నారు.

# కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సిఇసి తీవ్ర ఆగ్రహం

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు అక్రమ చేపల చెరువుల వివాదంలో సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ (సిఇసి) సంచలన ఆదేశాలు జారీ చేసింది. అక్రమ చెరువుల ధ్వంసానికి అటవీ శాఖకు పూర్తిగా సహకరించాలంటూ ఏలూరు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని, కూల్చివేతలకు అడ్డుతగులుతున్నారని కమిటీకి అటవీ శాఖ తెలిపింది. అటవీ శాఖ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని తక్షణమే రంగంలోకి దిగాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కొల్లేరులో తాజా ఆక్రమణలు, అక్రమ గట్ల నిర్మాణంపై ఎపి ప్రభుత్వాన్ని కమిటీ నివేదిక కోరింది. అభయారణ్యం పరిధిలోని అక్రమ చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంపై సిఇసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటపాక బర్డ్ సెంటర్ ఎండిపోవడం, పక్షుల మనుగడ ప్రమాదంలో పడటంపై పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ వేస్ట్, పురుగుమందుల వ్యర్థాలతో కొల్లేరు సరస్సు కలుషితం కావడంపై సమగ్ర సమాధానం ఇవ్వాలని ఎపి ప్రభుత్వాన్ని కమిటీ ఆదేశించింది. ఆటపాక పక్షుల కేంద్రానికి నీటి సరఫరా నిలిపివేయడం, కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సాధికార కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొల్లేరు లేక్ ప్రొటెక్షన్ కేసులో జిల్లా కలెక్టర్‌కు కేంద్ర సాధికార కమిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లు

**● ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం**




**శ్రీకాళహస్తి, జులై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ బికె వెంకటేశు, ఇంజనీరింగ్ అధికారులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ధర్మరాజలస్వామి ఆలయ పూజారి పురుషోత్తం, సహాయకులు వేదపండితులు అర్ధగిరి, డిప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు. అలాగే గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ కలశాలను ఏర్పాటు చేశారు. అర్చకులు, వేదపండితుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఉభయదారులు జూలుగంటి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పాండవ జననం, ఘట్టంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. భక్తులు సమర్పించిన చీరలు ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. 29వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని ఇఓ బికె వెంకటేశు తెలిపారు.

# ఎపితో మా బంధం విడదీయలేనిది

**● మంత్రి లోకేష్ ట్వీట్‌కు గల్లా జయదేవ్ స్పందన**



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరరాజా గ్రూప్ ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభమైందని, ఈ ప్రాంతంతో తమకున్న బంధం ఎప్పటికీ ప్రత్యేకమని సంస్థ అధినేత, మాజీ ఎంపి గల్లా జయదేవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆయన శుక్రవారం స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్ ఎపిని వీడి తెలంగాణలో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ చిత్తూరులో పుట్టిన అమరరాజా సంస్థ, గత వైసిపి ప్రభుత్వ వేధింపుల కారణంగా ఇతర రాష్ట్రాలకు విస్తరించాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. దీనికి ఎపి క్షమాపణ చెప్పాలని, సంస్థకు రాష్ట్ర ద్వారాలు, హృదయాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన తన పోస్టులో తెలిపారు. లోకేష్ పోస్టుకు గల్లా జయదేవ్ బదులిచ్చారు. "మీ ఆత్మీయ వచనాలకు, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. అమరరాజా ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే మొదలైంది. ఇది మాకు ఎప్పటికీ ప్రత్యేకమే. మా మూలాలు ఇక్కడే బలంగా ఉన్నాయి. మా నిబద్ధత చెక్కుచెదరదు, భవిష్యత్తులో ఇది మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నా. మనమంతా కలిసి కొత్త అవకాశాలను సృష్టిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం అని జయదేవ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల ప్రవేశాలకు గడువు పొడిగింపు



**తిరుపతి, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల సమర్పణ గడువును జులై 31 వరకు పొడిగించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య పి. సువర్ణలతా దేవి తెలిపారు. ప్రవేశాలు అందుబాటులో ఉన్న కోర్సులలో సర్టిఫికేట్ కోర్స్ ఇన్ పల్లియేటివ్ కేర్ (3 నెలలు), పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ మెషిన్ లెర్నింగ్ (12 నెలలు), డిప్లొమా ఇన్ యోగా (12 నెలలు), పీజీ డిప్లొమా ఇన్ యోగా చేరవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థినులు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్‌పిఎంవివి. ఎసి. ఇన్" వెబ్‌సైట్ నుండి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకుని,జులై 31 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలిపారు. కోర్సుల అర్హతలు, ఫీజులు, ఇతర వివరాల కోసం "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్‌పిఎంవివి.ఎసి. ఇన్" వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆచార్య పి. సువర్ణలతా దేవి సూచించారు.

# అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధికి కార్యాచరణ

**మంత్రి పొంగూరు నారాయణ**



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధి (రివంఫ్రంట్ డెవలప్‌మెంట్)కి ఎపి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కృష్ణా నది ఒడ్డున ప్రతిపాదిత అమరావతి రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కోసం, అలాగే కృష్ణా పుష్కరాలు 2028కి ముందు పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. అందులో భాగంగా అమరావతిలో 27 కిలోమీటర్ల రివర్ ఫ్రంట్, 7 దీవుల అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. 2028 కృష్ణా పుష్కరాల నాటికి ఉద్దండరాయునిపాలెంలో 3 కిలోమీటర్ల పైలట్ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా 1 కిలోమీటర్ మేర మెరీనాను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక, పర్యావరణ అనుకూల విధానాలతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నామని వివరించారు. అమరావతిలో చేపట్టే ఈ టూరిజం ప్రాజెక్టులపై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పిపిపి విధానంలో ఎడిసిఎల్ అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే టూరిజం ప్రాజెక్టుల కోసం భూములు కేటాయించిన మిగిలిన సంస్థలు కూడా త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారాయణ సూచించారు. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సిఆర్‌డిఎ నిర్ణయించింది. అమరావతిలో రోడ్లు, భవనాల నిర్మాణం పూర్తయ్యేసరికి టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. సిఎం చంద్రబాబు సూచనలను పరిగణనలోకి తీసుకుని పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

# తిరుమల సమాచారం



## శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరంగం రంగనాథ స్వామి తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఇఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి రమేష్, కమిషనర్ వినయ్ కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోనికి తీసుకెళ్ళారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, తమిళనాడు దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్ రవిచంద్ర, శ్రీరంగం ఆలయ ఇఓ శివరామ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు సుందర బట్టర్, ఆలయ వర్గాలు పాల్గొన్నారు.



## గోవిందా.. ఏదీ స్వామీ నీ దర్శనం

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వారాంతం ఆపై వరుససెలవులు రావడంతో శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినాన తిరుమలకు భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో క్యూ లైన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా క్యూ లైన్లను నిర్వహిస్తున్నారు. సర్వదర్శనానికి 30 గంటల పైగానే సమయం పడుతోంది. భక్తులు పూర్తిగా సిబ్బందికి సహకరించాలని, సంయమనంతో దర్శనం చేసుకోవాలని ప్రచార హోరెత్తిస్తున్నారు. క్యూ లైన్‌లలో ఉన్న వారికి శ్రీవారి సేవకులు అన్న ప్రసాదం, మజ్జిగ, మంచి నీరు, పాలు అందిస్తున్నారు. శుక్రవారం ఉదయానికి తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల క్యూ లైన్ గోగర్భం డ్యామ్ వరకూ విస్తరించింది. సర్వదర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించే భక్తులకు శ్రీవారి దర్శనం ముప్పై గంటలపైగానే సమయం పడుతుంది. టైమ్ స్లాట్ సర్వదర్శనం భక్తులకు 10గంటల సమయం పడుతుంది. ఎస్ఇడి టిక్కెట్ భక్తులకు 6గంటల సమయంపడుతుంది. గురువారం రాత్రి వరకు శ్రీవారిని 63,556 మంది భక్తులు దర్శించుకున్నారు. కానుకల రూపంలో శ్రీవారి హుండీకి రూ.5.31కోట్లు ఆదాయం వచ్చింది. శుక్రవారం సాయంత్రానికి 39వేలమంది భక్తులకు మహాలఘులో స్వామి దర్శనం చేయించారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో వెలుపల క్యూ లైన్లలోకి కూడా మరింత మంది భక్తులను అనుమతించడాన్ని క్రమపద్ధతిలో చూస్తున్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి

**తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు**

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణివార ఆస్థానం రోజున శ్రీవారి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని ప్రముఖులు తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన రావు, సినీనటుడు నారా రోహిత్, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి ఎస్.రమేశ్ వేర్వేరుగా ఆలయం లోనికి చేరుకని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# 'తల్లికి వందనం' ప్రతి బిడ్డకు ఇవ్వాల్సిందే!

**● పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** 'తల్లికి వందనం' అమలులో చంద్రబాబు ప్రభుత్వం లబ్ధిదారులకు తీరని అన్యాయం చేసిందని, కూటమి ప్రభుత్వంపై ఎపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం. బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సిఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. గత వైసిపి మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసిపి ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్‌ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. 'తల్లికి వందనం'పై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు.

# వాంగ్‌చుక్ దీక్షపై మోడీ మౌనం వీడాలి

**● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణవేత్త, శాస్త్రవేత్త, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తరఫున రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. విజయవాడ దాసరి భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ గత 20 రోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ అత్యంత కీలకమైన అంశంపై కనీసం స్పందించకపోవడం అత్యంత దారుణమని, తక్షణమే అక్కడి దీక్షా శిబిరాన్ని సందర్శించి, ఆయనతో చర్చలు జరిపి దీక్షను విరమింపజేయించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని, ఈ అవకతవకల కారణంగా దాదాపు 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడటమే కాకుండా, 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారని ఈశ్వరయ్య తెలిపారు. నీట్ అవకతవకలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పక్షాన తాము బలంగా డిమాండ్ చేస్తున్నామని ఈశ్వరయ్య స్పష్టంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, తాటిపాక మధు, దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

# పట్టువస్త్రాల్లో మెరిసిన వేంకటేశ్వరుడు

**● మలయప్పకు నూతన వస్త్రధారణ ● వేడుకగా ఆణివార ఆస్థానం**

**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆపద మొక్కుల వాడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఉదయం 7గంటలకు బంగారు వాకిలి ముందు ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో మలయప్పస్వామి గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన విశ్వక్సేనులు దక్షి ణాభి ముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానం లో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ముద్దాడ రవిచంద్ర దంపతులు, అదనపు ఇఓ వెంకయ్యచౌదరి దంపతులు, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం ఇతర ఉన్నతాధికారులు వెంట నడిచారు. నాలుగు పట్టు వస్త్రాలను దేవదేవుడు శ్రీనివాసుడి మూలవిరాట్టులకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్ప స్వామికి, మరొకటి విశ్వక్సేనులవారికి అలంకరించారు. ఆ తరువాత శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం" (చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షి ణ స్వీకరించి నిత్యైశ్వర్యోభవ అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్దజీయర్‌కి, చిన్నజీయర్‌కి, టిటిడి తరపున ఇఓ రవిచంద్రకి లచ్చన తాళపుచెవి గుత్తిని వరుసక్రమంలో కుడిచేతికి తగిలిం చారు. 'రూపాయి' హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాలచెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.



**వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు:** సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షి ణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమ య్యేవి. టిటిడి ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. టిటిడి అదనపు ఇఓ వెంకయ్య చౌదరి దంపతులు, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, ఎస్పీ లంకెల సుబ్బారాయుడు, డిప్యూటీ ఇఓ లోకనాథం, తిరుమల ఎఎస్పీ

# ఆగస్ట్ 23నుండి శ్రీవారి పవిత్రోత్సవాలు



**తిరుమల, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడాది పొడవునా జరిగే పలు రకాల ఉత్సవాలు, కైంకర్యాలు, సేవల వల్ల తెలిసీతెలియక జరిగిన పొరబాట్లను సరిదిద్దుకునేందుకు ఉత్సవమూర్తులకు నిర్వహించే పవిత్రోత్సవాలు ఈ ఏడాది వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ఏటా మూడురోజుల పాటు ఆలయం లోపల కల్యాణోత్సవ మండపంలో (సంపంగి ప్రాకారం) జరిగే ఈ పవిత్రోత్సవాలకు ఏ రోజుకారోజు టిక్కెట్లు పొందిన గృహస్థ భక్తులను ఈ సేవకు అనుమతినిస్తారు. అయితే ఈ ఏడాది టిటిడి పెద్దలు వినూత్నంగా ఆలోచనచేసి ఏకంగా పవిత్రోత్సవాల టిక్కెట్‌ను రూ.5 వేలు చేశారు. ఈ టిక్కెట్ ఆన్‌లైన్‌లో పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు ఆలయంలోనికి చేరుకుని ఏడుకొండల స్వామిని దర్శించుకునే భాగ్యం కల్పించారు. పవిత్రోత్సవాలకు సంబంధించి సేవా టిక్కెట్లపై ఒకే టికెట్ పొందిన గృహస్థ భక్తులు మూడు రోజులు సేవలో పాల్గొనే అవకాశం కల్పించింది. తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది ఆగస్టు 23 నుండి 25 వరకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహించేలా నిర్ణయించారు. ఆగస్టు 22న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనల, ఉత్సవాల్లో భక్తులు వల్ల గానీ, సిబ్బంది వల్ల తెలియక కొన్ని దోషాలు జరుగుతాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా ఆగమ శాస్త్ర ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సేవలో పాల్గొనాలని భావించే భక్తులకు ఈ నె 21వ తేదీన గురవారం ప్రత్యేకంగా టికెట్లను ఆన్ లైన్ లో జారీ చేయనుంది. 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేసే టికెట్‌ను ఇద్దరు గృహస్థ భక్తులకు కలిపి రూ.5 వేలు చెల్లించి కొనుగోలు చేయవచ్చు. టికెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి జరిగే స్నపన తిరుమంజనంలో, చివరి రోజున పూర్ణాహుతిలో పాల్గొనే అవకాశం కల్పించారు. పవిత్రోత్సవాల టిక్కెట్లు పొంది సేవలో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో ఆయా రోజుల్లో ఉదయం 7 గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు చేరుకోవాలి. భక్తులు ఏదైనా ఫొటో గుర్తింపు కార్డును చూపితే ఆలయంలోపలకు అనుమతిస్తారు. ఈ ఏడాది వినూత్నంగా భక్తులకు వరుసగా మూడు రోజులు ఇష్టదైవమ్ తిరుమలేశుని దర్శించుకునే అవకాశం కలగడంతో పెద్ద సంఖ్యలో భక్తులు సద్వినియోగం చేసుకుంటారని టిటిడి అంచనా వేస్తోంది.



సమీక్ష చేస్తున్న ఎంపి కేశినేని నాని, ఎండోమెంట్ అధికారులు

## దుర్గమ్మ ఆలయంలో శ్రావణమాసం కల్లా అన్నదాన, ప్రసాదం పోటు సిద్ధం

### • సమీక్ష సమావేశంలో ఎంపి కేశినేని నాని

**ఇంద్రకీలాద్రి, జులై 17 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన, ప్రసాదం పోటు భవనాలు శ్రావణమాసం ప్రారంభం కల్లా సిద్ధం చేయాలని ఎంపి కేశినేని నాని సూచించారు. దుర్గమ్మ ఆలయానికి రోజురోజుకూ పెరుగుతున్న భక్తులకు అందించాల్సిన సౌకర్యాల కల్పన పెంపు దిశగా ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం గొల్లపూడిలోని దేవదాయ శాఖ కమీషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర దేవదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు, కమీషనర్ కె రామచంద్రమోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, డిసిపి జి రామకృష్ణ, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయ మాస్టర్‌ప్లాన్ తయారీ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలన్నారు. మల్టీలెవల్ పార్కింగ్, రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణం పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను చర్చించారు. దుర్గమ్మ భక్తుల సంతృప్తస్థాయి పెంపే లక్ష్యంగా అభివృద్ధి పనులు, ఆలయ నిర్వహణ వుండాలన్నారు.



ఆషాడంసారె సమర్పించి దుర్గమ్మకి మొక్కుతున్న భక్తబృందాలు

**దుర్గమ్మకి భక్తబృందాల ఆషాఢం సారె:** శుక్రవారం సాయంత్రం వరకు 27 భక్తబృందాలకు చెందిన 15,698 మంది భక్తులు దుర్గమ్మకి ఆషాఢం సారె సమర్పించారు. వారికి ఉచితంగా రు.100 దర్శనం కల్పించారు.

**భక్తుల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన సజ్జ రాధాకృష్ణ, భార్య శోభారాణి, కూతురు మాలినిలు రు.1,01,116 విరాళాన్ని శుక్రవారం అందించారు. అలాగే ఆగిరిపల్లికి చెందిన వై.శివపార్వతి తన భర్త పత్తిపాటి సాంబశివప్రసాద్ పేరిట నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్ సాగునీటిని సక్రమంగా పంపిణీ చేయాలి

### • ఆయకట్టు చివరి భూములకూ నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం • జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 17 ప్రభాతవార్త:** గోదావరి డెల్టా తీర ప్రాంతమైన ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి చివరి ఆయకట్టు వరకు నీటి వృధాను నివారిస్తూ ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం మంత్రి విస్తృతంగా పర్యటించి సాగు నీరు సరఫరాను తనిఖీ చేశారు. అలాగే అమలాపురం కలెక్టరేట్ లో గోదావరి భవనం నందు మంత్రి రామానాయుడు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెంట్రల్ డెల్టా వాటర్ మేనేజ్మెంట్ పర్యవేక్షణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం, మమ్మిడివరం నియోజకవర్గాలలో లొల్ల లాకులు, పలివెల, ముక్కామల, నడిపూడి, సమనస, అన్నంపల్లి లాకులు, హెడ్ స్లూయిస్‌లు, కాలువలను తనిఖీ చేసి పర్యవేక్షించడం జరిగిందన్నారు.

గోదావరి డెల్టా అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని వ్యాఖ్యానించారు. అటువంటి గోదావరి డెల్టా రైతులు సైతం నేడు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవడానికి రెండు కారణాలున్నాయని ఒకటి సూపర్ ఎల్ నినో అయితే రెండవది వైసిపి ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థలో జరిగిన విధ్వంసం అన్నారు. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి యాజమాన్యాలను నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు సమన్వయం చేసుకోవాలని, కాలువలు, లాకులు, షట్టర్లు ఏ విధంగా ఉన్నాయి? ప్రతి చోటా రీడింగ్ లు ఎలా ఉన్నాయి? ఎంత ఇన్ఫ్లో, ఎంత అవుట్ ఫ్లో పంపిస్తున్నారనేది కిందిస్థాయి వరకు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అంటే ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. సంక్షోభం వచ్చింది అంటే కాలువల వద్ద, పొలాల వద్ద, గట్ల వద్ద తిరిగే నాయకత్వమే ఉంటుందన్నారు. అందుకనే నేడు ధవలేశ్వరం హెడ్ స్లూయిస్ దగ్గర నుంచి లొల్లలాకులు మొదలుకుని అమలాపురం, పి గన్నవరం, ముమ్మిడివరం శివారు ప్రాంతాల వరకు లాకులను, నీటిపారుదలను పరిశీలిస్తూ అధికారులకు అందరికీ సూచనలు చేస్తూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో సూపర్ ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఉందని అయినప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్ సీజన్లో సాగునీరు పంపిణీ చివరి ఆయకట్టు వరకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మార్చి ఏప్రిల్ మాసాలలో సాగు నీరు ఖరీఫ్ పంట కు అందుబాటులో ఉండేదని, అయినప్పటికీ సీలేరు నుంచి 15 వేల క్రూస్కెలు నీరు విడుదల చేయడం ఇదే మొదటి సారి అని తెలియజేశారు. 70 సంవత్సరాలు చరిత్ర కలిగిన గోదావరి లోటు వర్షపాతం కలిగి ఉండడం ఆందోళనకర మని, గోదావరి కేర్ సిటీ నుంచి నాలుగో ఐదు కూస్కెలు జూలై మాసాల్లో తాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. గోదావరి నుంచి ఎంత ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో కాలువులకి సాగునీరు అందుతుందా లేదా ఇరిగేషన్ అధికారులు నీటి సంఘ నాయకులు రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని ఈ సమస్యపై అధికమించాలని కోరారు.

కాలువల దగ్గర ఎక్కడ లాకులు షట్టర్స్ పనితీరు, రీడింగ్స్, గ్రీజ్, లాకుల మరమ్మతులు వంటి వాటిపై ఇరిగేషన్ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి చివరి ఆయకట్టు ప్రాంతం వరకు కాలువల నీటి పరిమాణాన్ని పరిశీలిస్తూ లాకులు ఎక్కడికక్కడ ఇన్స్పెక్షన్ చేస్తూ ఇరిగేషన్ అధికారులకు నీటి సంఘం నాయకులకు దిశా మార్గాన్ని తెలియజేస్తూ పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు.

లోటు వర్షపాతం గోదావరి ప్రవాహం అంచనా వేసి సమగ్ర వాటర్ మేనేజ్మెంట్ తో 14 వేల 700 నీరు అందిస్తున్నాం. అయినప్పటికీ దిగువ ప్రాంతాలైన ఖరీఫ్ పంటలకు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాం అన్నారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రాంతంలో అదుపు చేసి దిగువ ప్రాంతాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. 70 శాతం కాలువల నుండి పది శాతం వర్షపాతం నీరు అందిస్తుందన్నారు. 74 కోట్ల 24 లక్షల వ్యయంతో లొల్ల లాకులు పనుల పురోగతిపై చర్చించడం జరిగిందన్నారు. కాలువుల్లో కూడికతీత కలుపు మొక్కలు తొలగింపు పనులను వేగవంతం చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. వరదలు భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, రాజోలు ఎమ్మెల్యే దేవర వరప్రసాద్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ప్రాజెక్ట్ చైర్మన్ బొబ్బల శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులు

# సాంప్రదాయ హస్తకళలు అభివృద్ధికి నిరంతర కృషి

### • న్యూఢిల్లీలో ఆధునీకరించిన 'లేపాక్షి' హస్తకళల ఎంపోరియం పునఃప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఢిల్లీలోని బాబా ఖరగ్ సింగ్ మార్గ్‌లో గల స్టేట్ ఎంపోరియా కాంప్లెక్స్ (బి6)లో నూతనంగా అత్యంత సుందరంగా ఆధునీకరించిన లేపాక్షి హస్తకళల ఎంపోరియంను శుక్రవారం రాష్ట్ర చేనేత, జౌళి, వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చేనేత హస్తకళల అభివృద్ధి సంస్థ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, చేనేతజౌళి, పరిశ్రమలు వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చేనేత జౌళి కమిషనర్ జి.రేఖా రాణి ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, లేపాక్షివైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన సాంప్రదాయ సంపన్న హస్తకళలు, చేనేత వారసత్వాన్ని సంరక్షిస్తూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. అలాగే వారిని మార్కెటింగ్ చేయడంలో లేపాక్షి అగ్రగామి సంస్థగా నిలిచిందన్నారు. లేపాక్షి సంస్థ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 16 షోరూమ్‌లతో పాటు హైదరాబాద్, కోల్‌కతా, న్యూఢిల్లీలలో ప్రముఖ అవుట్‌లెట్లను నిర్వహిస్తోందన్నారు. తద్వారా వేలాది మంది సాంప్రదాయ హస్తకళాకారులకు స్థిరమైన జీవనోపాధిని కల్పిస్తూ, భారతదేశపు అమూల్యమైన కళా సంప్రదాయాలను కాపాడుతోందన్నారు.



**కళాకారుల సంక్షేమమే ధ్యేయం:** కేవలం మార్కెటింగ్‌తోనే ఆగిపోకుండా, హస్తకళాకారుల సామాజికఆర్థిక అభివృద్ధి కోసం లేపాక్షి సంస్థ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు వీటిలో ప్రదర్శనలు. క్రాఫ్ట్ బజార్ల నిర్వహణ, డిజైన్ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ సౌకర్యం, ముడిసరుకు బ్యాంకుల నిర్వహణ, కళాకారుల సంక్షేమ పథకాల అమలు, అత్యుత్తమ పురస్కారాల అందజేత, బ్రాండింగ్ పబ్లిసిటీ మద్దతు, అర్హులైన వృద్ధ కళాకారులకు పింఛన్ల పంపిణీ వంటివి చేపడుతున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలలో క్రమం తప్పకుండా పాల్గొనడం ద్వారా లేపాక్షి ఎగుమతి అవకాశాలను బలోపేతం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ కళలను ప్రపంచ వేదికపై సగర్వంగా నిలిపామన్నారు. న్యూఢిల్లీలో ఆధునీకరించిన షోరూమ్ పునఃప్రారంభం అనేది రాష్ట్ర కళా వారసత్వాన్ని కాపాడటంతో పాటు కళాకారులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబద్ధతకు మరొక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ షోరూమ్ దేశ రాజధాని ప్రజలకు, పర్యాటకులకు, కళా ప్రేమికులకు, డిజైనర్లకు ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన హస్తకళలను మరింత దగ్గర చేసే ఒక సజీవ సాంస్కృతిక కేంద్రంగా నిలవనుందన్నారు.

**సమకాలీన హంగులు అద్భుత కళాఖండాలు:** న్యూఢిల్లీలోని ఈ ఆధునీకరించిన ఎంపోరియంను సందర్శకులకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందించేలా, సమకాలీన వాతావరణంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ హస్తకళాకారులు రూపొందించిన అత్యుత్తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.

**షోరూమ్‌లో ప్రత్యేక ఆకర్షణలు:** చిత్తూరుకు చెందిన చెక్క శిల్పాలు, కలంకారీ ఎయింటింగ్‌లు, గుంటూరు జిల్లా దుర్గికి చెందిన రాతి శిల్పాలు, బుడితి ఇత్తడి కళాఖండాలు, శ్రీకాకుళం సీతంపేటకు చెందిన గిరిజన పెయింటింగ్‌లు, నెల్లూరు ఉదయగిరి చెక్క కత్తులు/స్పూన్లు, విజయనగరానికి చెందిన ప్రపంచ ప్రసిద్ధ బొబ్బిలి వీణ, విశాఖపట్నంకు చెందిన ఏటికొప్పాక చెక్క బొమ్మలు, కొండపల్లి బొమ్మలు, పెడన కలంకారీ బ్లాక్ ప్రింట్లు, మంగళగిరి చేనేత వస్త్రాలు ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి.

## సైదాబాద్ సక్సెస్ స్కూల్ ఉదంతంపై ఎన్‌హెచ్‌ఆర్‌సి సీరియస్

### విద్యా శాఖ డైరెక్టర్, సిటీ కొత్వాల్‌కు నోటీసులు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** నగరంలోని సైదాబాద్‌లో గల సక్సెస్ స్కూల్‌లో ఒక మతానికి చెందిన బాలుడిని అన్య మతానికి చెందిన మత పరమైన పాఠ్యాంశం చదవాలని ఒత్తిడి చేసిన ఉదంతంపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) తీవ్రంగా స్పందించింది. గురువారం వెలుగుచూసిన ఈ ఘటనపై బిజెపి నేతలతోపాటు బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత రేగడం తెలిసిందే. చివరకు పాఠశాల యాజమాన్యం దిగివచ్చి సదరు ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించి, క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణగడం విదితమే. అయితే ఈ ఉదంతంపై కొందరు ఎన్‌హెచ్‌ఆర్‌సిలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి ఈ ఘటనపై విదా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సిటీ కొత్వాల్ సజ్జనార్‌కు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో దీనిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

**సక్సెస్ పాఠశాల యాజమాన్యం, టీచర్‌పై కేసు నమోదు**

కాగా ఈ ఘటనకు సంబంధించి సక్సెస్ స్కూల్ యాజమాన్యంతోపాటు బాలుడిచేత మతపరమైన పాఠ్యాంశం, ప్రార్థన చదవాలని ఒత్తిడి చేసిన టీచర్‌పై శుక్రవారం సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈ ఉదంతంపై గురువారం ఇరువర్గాల వారు రాజీకీ రాగా శుక్రవారం ఉదయం బాలుడి కుటుంబీకులు దీనిపై చర్యలు తీసుకోవాల్సిందేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీచర్ తీసుకున్న నిర్ణయం మత విశ్వాసాలను కించ పరిచేదిగా ఉందని వారు తమ ఫిర్యాదులో తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అందులో బిఎన్ఎస్ 299 సెక్షన్‌తో పాటు జువనైల్ యాక్ట్‌లోని 75 సెక్షన్‌ను జోడించారు. మరోవైపు ఇదే ఉదంతంపై న్యాయవాది కరుణాసాగర్ సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో ఇంకో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులను పోలీసులు స్వీకరించారు. దీనిపై సైదాబాద్ పోలీసులు మాట్లాడుతూ ఈ విషయంలో బాలుడిపై మానసికంగా ఒత్తిడి తెచ్చినట్లు తమకు ఆధారాలు లభించాయని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణచేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏ క్షణంలో బుల్లెట్లు దూసుకొస్తాయో తెలియదు

### పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి

### ఆప్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ ధ్వజం

**జలంధర్, జులై 17:** పవిత్ర భూమి పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంలో నేరగాళ్లు బహిరంగంగానే బెదిరింపులకు దిగి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా 20 రాష్ట్రాల్లో అత్యాధునికంగా ఆధునీకరించిన 75 రైల్వేస్టేషన్లను ప్రధాని మోడీ జలంధర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.5,470 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన మోదీ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో పంజాబ్‌లో అభివృద్ధి పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆరోపించారు. పంజాబ్ రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం కేవలం అప్పులు తీర్చడానికే వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని నడుపుతున్న పెద్దలు ఆ నిధులను తమ సొంత పనులకు వాడుకుంటూ ప్రజాధనంతో విలాసాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో మార్పును తీసుకురావడం కేవలం బీజేపీ వల్ల సాధ్యమవుతుందని పునరుద్ఘాటించారు.



సుసంపన్నమైన పంజాబ్ నిర్మాణానికి కేంద్రం అంకిత భావంతో పని చేస్తుం దని మోడీ భరోసా ఇచ్చారు. పంజాబ్‌లో ఈరోజు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని రహస్యమేమీ కాదు. ఇక్కడ జరుగుతున్న ద్రోహపూరితమైన వాస్తవాలను ప్రకటనల ముసుగులో దాచేందుకు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఎప్పుడు, ఎక్కడ గ్యాంగ్ వార్స్ భగ్గుమంటాయో, ఏ దిక్కు నుంచి బుల్లెట్లు దూసుకొస్తాయో ఎవరూ ఊహించలేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ వ్యాపారాలు చేయడం కష్టంగా మారింది. చివరికి పోలీసు స్టేషన్లకు కూడా రక్షణ లేదు. వాటిపై పదేపదే దాడులు జరుగుతున్నాయి. అత్యంత విషాదకరమైన విషయం ఏంటంటే పంజాబ్ భవిష్యత్తు నాశనమవుతోంది. డ్రగ్స్ విక్రేతలు స్వేచ్ఛగా తిరుగుతూ, పంజాబ్ యువతను వ్యసనాల ఊబిలోకి నెట్టేస్తున్నారని మోడీ పేర్కొన్నారు.

## ఔటర్‌పై ఘోరప్రమాదం.. ఇద్దరు దుర్మరణం

### నిద్ర కోసం వాహనం నిలపడంతో ఢీకొన్న మరో వాహనం

### కొన్ని గొర్రెలు సైతం మృత్యువాత

**కీసర, జులై 17, ప్రభాతవార్త:** కీసర ఔటర్ రింగు రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఓఆర్‌ఆర్‌పై నిలిపి ఉన్న బొలేరో వాహనాన్ని వెనకాల నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. శుక్రవారం తెల్లవారు జామున 3గంటల సమయంలో మేడ్చల్ జిల్లా కీసర దాయర గ్రామం వద్ద ఓఆర్‌ఆర్‌పై ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్‌ఆర్‌పై పక్కన నిలిపి ఉన్న బొలేరో వాహనాన్ని గుర్తు తెలియని వాహనం వెనకనుంచి వచ్చి ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. కీసర పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం మెదక్ జిల్లా పాపన్నపేట్‌కు చెందిన కటిక రషీద్ (40), ఆ గ్రామానికి చెందిన డ్రైవర్ రాములు(60), వారితో పాటు గౌస్‌ను వెంట పెట్టుకుని బొలేరో వాహనంలో గొర్రెల లోడుతో నగరంలోని చెంగిచెర్లకు వెళుతున్నట్లు తెలిపారు. అయితే శుక్రవారం తెల్లవారు జాము 3గంటల సమయంలో నిద్ర రావటంతో కీసర ఓఆర్‌ఆర్‌పై రాంపల్లి దాయర వద్ద తమ వాహనాన్ని ఎడమవైపున నిలిపి నిద్రిస్తున్నట్లు తెలిపారు. గుర్తు తెలియని వాహనం వెనకాల నుంచి వచ్చి నిలిపి ఉన్న బొలేరో వాహనాన్ని ఢీకొట్టటం జరిగిందని, ఆ వాహనం ఆగకుండానే వెళ్లిపోయినట్లు తెలి పారు. వాహనంలో నిద్రిస్తున్న రషీద్, రాములుకు తీవ్ర గాయాలై ఆ ఇద్దరు కూడ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. వీరితో పాటు వాహనంలో ఉన్న గౌస్‌కు కాలు విరిగినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆయనను హాస్పి టల్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన గౌస్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించగా, ఆ ఇద్దరి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ పోస్టుమార్టంకు తరలించినట్లు తెలి పారు. ఈ ప్రమాదంలో కొన్ని గొర్రెలు మృతిచెందినట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రషీద్ (ఫైల్)



రాములు (ఫైల్)

## ఆసిఫాబాద్‌లో వృద్ధుడి దారుణహత్య

### గొడ్డలితో దాడిచేసి పరారైన గుర్తుతెలియని వ్యక్తి

**రెబ్బెన, జులై 17, ప్రభాతవార్త :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. పర్స నంబాల గ్రామానికి చెందిన మసాడే సోమయ్య(65) అనే వృద్ధుడిని గుర్తుతెలియని వ్యక్తి గొడ్డలితో దాడిచేసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు లక్ష్మి ..మ్మ, సుజాత, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె లక్ష్మి ..మ్మ హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ జీవిస్తోంది. గురువారం ఆమె నంబాల గ్రామంలో నివసిస్తున్న తన సోదరి సుజాత ఇంటికి రావడంతో, పర్స నంబాల గ్రామం నుంచి సోమయ్య, ఆయన భార్య అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులతో గడిపారు. శుక్రవారం ఉదయం లక్ష్మి ..మ్మని తిరిగి హైదరాబాద్‌కు పంపేందుకు సోమయ్య, ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు కలిసి ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సమయంలో తాను చాయ్ తాగి వస్తానని చెప్పి సోమయ్య రెబ్బెన బస్టాండ్ వైపు వెళ్లాడు. తిరిగి స్టేషన్‌కు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి గొడ్డలితో మెడపై బలంగా దాడి చేయడంతో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ఐ వెంకటకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరించారు. నిందితుడి ఆచూకీ కోసం రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తు న్నారు. క్లూస్ బృందం, శునక దళం కూడా సంఘటన స్థలంలో ఆధారాలు సేకరించాయి. మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కరుణాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం ముమ్మరంగా గాలింపు



మసాడే సోమయ్య (ఫైల్)

### మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తన

## యువకునిపై దాడి.. ఆసుపత్రిలో మృతి

### దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

**హైదరాబాద్ (కార్వాన్), జులై 17, ప్రభాతవార్త:** కుల్సుంపుర పోలీస్‌స్టేషన్ పరిధి జియాగూడ డివిజన్‌లోని సంజయ్‌నగర్‌ని డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయంలో తీవ్రవిషాదం చోటుచేసుకుంది. ఓ మైనర్ బాలికతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో స్థానికులు దాడి చేయడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుల్సుంపుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని జియాగూడ డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయంలో నివాసముండే అబ్దుల్ అజీజ్ నిలోఫర్ ఆసుపత్రి వద్ద టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం ప్రాంతంలోనే నివసించే 9 యేళ్ల బాలిక పట్ల అతను అనుచితంగా ప్రవర్తించాడు. బాలిక ప్రైవేట్ భాగాలను తాకినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో అది చూసిన బాధిత బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్రఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో అజీజ్‌పై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై కుల్సుంపుర పోలీసులు కేసు నమోదు చేశారు.

## బిఆర్ఎస్ సంగ్రామ సదస్సుకు హైకోర్టు అనుమతి

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్స్), జులై 17, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం బిఆర్ఎస్ నిర్వహిస్తున్న యువ సంగ్రామ సభకు భారీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో నిరుద్యోగులు, విధ్యార్థుల సమస్యలపై పోరాటానికి సిద్ధమైన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి న్యాయస్థానంలో ఊరట టించింది. ఈ సభకు హైకోర్టు షరతులతో కూడిన అనుమతిని ఇచ్చింది. సభను శాంతి యుతంగా నిర్వహించాలని, రహదారుల నిర్బంధం, ప్రజలకు ఇబ్బంధులు కలిగించడం లేదా రెచ్చకొట్టె ప్రసంగాలు చేయరాదని స్పష్టం చేసింది. ఇటీవలే ఈ సధస్సుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఇంటిలిజెన్స్ నివేదికల అధారంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హోంశాఖ తరుపున ప్రభుత్వ నాయవాది మహేష్ జే కోర్టుకు వివరించారు.

## 20 నుంచి దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్స్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2026లో భాగంగా ఈ నెల 20 నుంచి స్పెషల్ ఫేజ్ అడ్మిషన్స్ షెడ్యూల్‌ను కొనసాగించనున్నారు. ఈ నెల 20 నుంచి 26 వరకు రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు దోస్త్-2026 కన్వీనర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో ఈ నెల 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 27న స్పెషల్ కేటగిరీ విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## ఇద్దరు పిల్లలతోపాటు తల్లి ఆత్మహత్య

**వెల్దండ, జులై 17 ప్రభాతవార్త :** కనీ పెంచుకున్న అభంశుభం తెలియని ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను మృతి చెందిన సంఘటన మండలంలోని పోతేపల్లి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎనుముల మహేష్, శిరీష భార్య భర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యా భర్తల మధ్య గొడవలతో మనస్తాపానికి గురై శిరీష తన ఇద్దరు పిల్లలను తన ఇంటిలో ఉన్న నీటి సంపులో పడేసి తాను సంపులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎనుముల శిరీష (25) కు కూతురు (2), కుమారుడు (3) నెలలు ఉన్నారు. పిల్లలిద్దరిని సంపులో పడేసి తాను అందులో పడి మృతి చెందినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి చూసేసరికి అప్పటికే వారు మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ యుగేందర్ రెడ్డి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాలను కల్వకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఇంత నిర్లక్ష్యమా? 'డాక్టర్'ను తీసేయండి



బాలికపై అత్యాచారం కేసులో ఆసుపత్రులను తీవ్రంగా మందలించిన సుప్రీంకోర్టు

శిక్షగా, బాధితురాలి కుటుంబానికి స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 17:** నాలుగేళ్ల అత్యాచార బాధితురాలికి సకాలంలో చికిత్స అందించడంలో విఫలమై, ఆమె మరణానికి కారణమైనందుకు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో రెండు ప్రైవేట్ ఆసుపత్రులు, వాటి వైద్యులపై సుప్రీంకోర్టు శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 'ఆమె పేదరాలు కాబట్టే మీరు ఆమెను నిర్లక్ష్యం చేశార్షు అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసుపత్రుల తీరుపై మండిపడింది. తమ విధిని నిర్వర్తించడంలో విఫలమైనందున, 'మీ పేరు నుండి 'డాక్టర్షు అనే పదాన్ని తొలగించండ్షి అని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆగ్రహించిన కోర్టు ఆదేశించింది. మార్చి 16న ఘజియాబాద్‌లో జరిగిన నాలుగేళ్ల బాలిక అత్యాచారం, హత్యకు సంబంధించినది. చాక్లెట్లు కొనిస్తానని చెప్పి ఒక పొరుగు వ్యక్తి ఆ బాలికను ఇంటి నుంచి ప్రలోభపెట్టి తీసుకువెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె సమీపంలో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో కనిపించింది. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబం ఆమెను రెండు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకువెళ్లగా, అవి చేర్చుకోవడానికి నిరాకరించాయని ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత ఆమెను ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ వైద్యులు ఆమె మరణించినట్లు ప్రకటించారు. ఆమెను కనుగొన్న తర్వాత రెండు గంటల పాటు బాలిక బతికే ఉందని, సకాలంలో చికిత్స అందించి ఉంటే ఆమె ప్రాణాలను కాపాడి ఉండేవారని తండ్రి వాదించారు. ఆసుపత్రులు సకాలంలో వైద్య సంరక్షణ అందించలేదన్న అతని ఆరోపణలలో నిజం ఉందని సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కనుగొంది. 'మీరు మీ విధిని నిర్వర్తించనప్పుడు, మీ పేరు పక్కన 'డాక్టర్షు అని రాసుకునే హక్కు మీకు లేద్షు అని సిజెఐ సూర్యకాంత్ ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీకు కరుణ ఉండి ఉంటే, సౌకర్యం లేకపోతే ఆ చిన్నారితో పాటు మరో ఆసుపత్రికి వెళ్లి ఉండేవారు. ఆమె పేదరాలు కావడం, మీ ఫీజు భరించలేకపోవడం వల్ల మీరు ఆమెను నిర్లక్ష్యం చేశార్షు అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. శిక్షగా, బాధితురాలి కుటుంబానికి స్వచ్ఛంద విరాళాలు ఇవ్వాలని కోర్టు ఆసుపత్రులను ఆదేశించింది, అలా చేయని పక్షంలో ఖర్చులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.



## ఐరోపాలో వేడిగాలులకు 12 వేల మంది మృతి

**ప్యారిస్,జులై 17:** శీతల ఖండం యూరప్‌లో వేడిగాలులు ప్రజల్లో వణుకు పుట్టిస్తున్నాయి. పలు దేశాలు హీట్ డోమ్ వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ప్రచండ వేడి గాలులను తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. అనేక దేశాలలో ప్రమాదకర స్థాయిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణో గ్రతలు పెరుగుతుండంటంతో వేలాదిమంది ప్రజలు ప్రాణాలుకోల్పోతున్నారు. ఒక్క జూన్‌లో సంభవించిన వేడిగాలులతోనే 9 యూరోపియన్ దేశాలలో కనీసం 12వేల మంది చనిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారం ఇసికి లేదు తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 17:** ఒకవ్యక్తి భారత పౌరుడా? కాదా? అని నిర్ధారించే తుది అధికారం ఎన్నికల కమిషన్(ఇసి)కి లేదు. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం అనేది కేవలం ఆ వ్యక్తికి ఓటు హక్కు లేదని మాత్రమే సూచిస్తుంది. అంతేతప్ప, అది పౌరసత్వాన్ని రద్దు చేసే పత్రం కాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపు వల్ల పౌరసత్వం పోతుందని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని కొందరు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో,ఈ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, తప్పుగా పేర్లు తొలగింపునకు గురైన వారి కోసం సరైన అప్పీల్ వ్యవస్థ ఉండాలని కోర్టు సూచించింది. ఎన్నికల ప్రక్రియ కోసం ఎన్నికల కమిషన్ చేసే వెరిఫికేషన్ కేవలం జాబితా తయారీకి మాత్రమే పరిమితమని స్పష్టం చేసింది. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం వల్ల ఎవరూ పౌరసత్వాన్ని కోల్పోరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరసత్వాన్ని నిర్ధారించే అంతిమ అధికారం భారత ఎన్నికల సంఘానికి లేదని తేల్చి చెప్పింది.




## రథయాత్రల తర్వాతే 'మహాప్రభు జగన్నాథ్ష విడుదల: సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 17:** వార్షిక జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ముగిసిన తర్వాత, అంటే జులై 28న లేదా ఆ తర్వాత, 'మహాప్రభు జగన్నాథ్ష అనే యానిమేటెడ్ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేయడానికి సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతినిచ్చింది. జులై 17న జరగాల్సి న ఈ చిత్ర విడుదలను నిలిపివేస్తూ ఒడిశా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును సవాలు చేస్తూ చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారించింది. రథయాత్ర సమయంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడం వల్ల ప్రజల మతపరమైన భావనలకు భంగం కలగవచ్చని, శాంతిభద్రతలకు విఘాతం కలగవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో చిత్ర నిర్మాతలు ఆ మధ్యంతర ఉత్తర్వును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. రథయాత్ర జులై 27 వరకు కొనసాగుతుందని జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం గుర్తించింది. అందువల్ల, జులై 28న లేదా ఆ తర్వాత చిత్రాన్ని ప్రదర్శించడానికి ధర్మాసనం అనుమతినిచ్చింది.'జులై 28న లేదా ఆ తర్వాత చిత్రాన్ని ప్రదర్శించడానికి తాము అనుమతిస్తున్నామ్షు అని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత చట్టపరమైన నిబంధనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) ఈ చిత్రాన్ని బహిరంగ ప్రదర్శనకు అనుమతించిందని కూడా కోర్టు నమోదు చేసింది. అదే ఇతివృత్తంతో రూపొందించిన ఒక టెలివిజన్ సిరీస్ ఇప్పటికే యూట్యూబ్‌లో ప్రదర్శితమైందన్న చిత్ర నిర్మాతల వాదనను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆ సినిమాపై లేవనెత్తిన అభ్యంతరాల ప్రాతిపదికను జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. 'ఒక యానిమేషన్ సినిమా వల్ల పిటిషనర్ల భక్తిభావం ఎలా తగ్గుతుందో తాము తెలుసుకోవాలనుకుంటున్నాము? అది తగ్గద్షు అని ఆమె వ్యాఖ్యానించారు.

## ఐదుగురు ఉగ్రముష్కరుల అరెస్టు



**అహ్మదాబాద్,జులై 17:** పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు ముష్కరులను గుజరాత్ ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు. పటన్ జిల్లా సిద్ధపూర్ తాలూకా ఖడియాల్ గ్రామంలో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని బిలాల్ అబిద్‌భాయ్ షేరా, మహ్మద్ అయూబ్ కడివాలా, మహ్మద్ పాలన్‌పురి, షఫియా రాయిస్ ముక్తి, మహ్మద్ హసన్ కర్దియాగా గుర్తించారు. నిందితులను మెహసానా జిల్లాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆర్.ఎంభాటియా ముందు గుజరాత్ ఏటీఎస్ అధికారులు హాజరుపర్చారు. ఈ ఐదుగురిని ఈనెల 24 వరకు గుజరాత్ ఏటీఎస్ కస్టడీకి ఆర్.ఎంభాటియా అప్పగించారు. గుజరాత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు యత్నిస్తూ జులై 3న ఏటీఎస్ చేతికి 8మంది ఉగ్రవాదులు చిక్కారు. ఆ ఎనిమిది మంది ముష్కరులను విచారించగా ఈ ఐదుగురి పేర్లు బయటకొచ్చాయి. నిందితుల్లో ఒకరుక్రూడ్‌బైమ్ బాంబును తయారుచేసి, పరీ క్షించేందుకు విఫలయత్నంచేసినట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు.

## సింధుజలాల ఆర్బిట్రేషన్ ఖర్చు రూ.5.2 కోట్లు

### ఈమొత్తం పాకిస్థాన్‌కు అదనపుభారం అని యోచన



**ఇస్లామాబాద్,జులై 17:** భారత్‌పై అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సంస్థను ఆశ్రయించిన పాకిస్థాన్‌కు ఇప్పుడు అదే కేసు భారంగా మారింది. సింధు జలాల ఒప్పందానికి సంబంధించిన వివాదంలో భారత్ విచారణను బహిష్కరించడంతో, మధ్యవర్తిత్వ ప్రక్రియ ఆగిపోకుండా ఉండేందుకు పాకిస్థానే రెండు దేశాల ఖర్చును భరిస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రక్రియ కోసం ఆరులక్షల డాలర్లకు పైగా అంటే సుమారు రూ.5.2కోట్లకు పైగా వెచ్చించినట్లు నివేదికలు వెల్లడించాయి. విచారణ కొనసాగుతున్న కొద్దీ ఈభారం మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి. సింధు జలాల ఒప్పందం ప్రకారం వివాదాలు తలెత్తితే మధ్యవర్తిత్వ వ్యయాన్ని భారత్, పాకిస్థాన్ సమానంగా భరించాలి. అయితే 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉగ్రవాదానికి పాకిస్థాన్ పూర్తిగా చెక్ పెట్టే వరకు సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో ఈ వివాదానికి సంబంధించిన మధ్యవర్తిత్వ ప్రక్రియ నుంచి కూడా తప్పుకొంది. కిషన్‌గంగా, రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాకిస్థాన్ పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుల రూపకల్పన ఒప్పందానికి విరుద్ధమని ఇస్లామాబాద్ వాదిస్తోంది. కానీ ఇది సాంకేతిక అంశమని, ఇలాంటి వివాదాలను కోర్టు కాకుండా తటస్థ నిపుణుడే పరిశీలించాలని భారత్ మొదటి నుంచీ చెబుతోంది. రెండు వ్యవస్థలు ఒకేసారి నడవడం ఒప్పంద నిబంధనలకు విరుద్ధమని కూడా స్పష్టం చేసింది. అంతర్జాతీయ మధ్యవర్తిత్వ నిబంధనల ప్రకారం ఒక పక్షం హాజరు కాకపోయినా ట్రైబ్యునల్‌కు అధికార పరిధి ఉందని భావిస్తే విచారణ కొనసాగించవచ్చు. అదే కారణంతో పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ పాకిస్థాన్ పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తోంది. ఈ ట్రైబ్యునల్ చట్టబద్ధంగా ఏర్పడలేదని భారత్ చెబుతోంది. అందువల్ల ఆ కోర్టు ఇచ్చే ఎలాంటి తీర్పునూ తాము గుర్తించబోమని ఇప్పటికే స్పష్టం చేసింది. భారత్ విచారణకు హాజరు కాకపోయినా కేసును కొనసాగించాలంటే మొత్తం ఖర్చును పాకిస్థానే భరించాల్సి వస్తోంది. అందుకే తన వాటాతో పాటు భారత్ చెల్లించాల్సి న మొత్తాన్నీ ఇస్లామాబాద్ చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రూ.5.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు సమాచారం. విచారణ ఇంకా కొనసాగితే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి 7 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై ఆధారపడుతోంది. పన్నుల పెంపు, సబ్సిడీల కోత, అప్పుల నియంత్రణ వంటి కఠిన షరతుల మధ్య ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి సమయంలో మధ్యవర్తిత్వ ఖర్చు కూడా పెరగడం పాకిస్థాన్‌పై అదనపు భారంగా మారింది.

## అంతరిక్షంలోకి వందేమాతరం సందేశం

**న్యూఢిల్లీ,జులై 17:** భారత అంతరిక్ష ప్రయాణంలో మరో భావోద్వేగ క్షణం చోటు చేసుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా చేతితో రాసిన వందేమాతరం సందేశం ఇప్పుడు అంతరిక్షంలోకి వెళ్లబోతోంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు స్పేస్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్1 టెస్ట్ ఫ్లైట్1 మిషన్‌తో ఈ ప్రత్యేక పోస్టుకార్డు ప్రయాణించనుంది. రేపు ఈ ప్రయోగం జరగనుంది. స్కైరూట్ తెలిపిన వివరాల ప్రకారం మోదీ రాసిన పోస్టుకార్డుతో పాటు సంస్థ ఉద్యోగులు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు చేతితో రాసిన సందేశాలను కూడా రాకెట్‌లో పంపనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిషన్ ఆగమన్ అని పేరు పెట్టారు. భారత ప్రైవేటు అంతరిక్ష రంగానికి లభిస్తున్న మద్దతుకు ఇవి ప్రతీకగా నిలుస్తాయని సంస్థ వెల్లడించింది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన తొలి ఆర్బిటల్ లాంచ్ వెహికల్ విక్రమ్1. దీని ద్వారా స్వదేశీ సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించడంతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలో భారత్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారత భూభాగం నుంచి వెళ్లనున్న తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌గా కూడా ఇది చరిత్ర సృష్టించనుంది. ఈ రాకెట్‌లో జ్ఞాపికలతో పాటు పలు సాంకేతిక ప్రదర్శన పేలోడ్‌లను కూడా పంపుతున్నారు. గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్, స్కైరూట్ రూపొందించిన స్కోప్ పేలోడ్‌లు ఇందులో ఉన్నాయి. అలాగే కాస్మిక్ బ్లూమ్ పేరుతో రూపొందించిన కళాఖండం, మైక్రో ఆర్ట్ పేలోడ్‌ను కూడా అంతరిక్షంలోకి తీసుకెళుతున్నారు. ఈనెల 18న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం తొలి ప్రయోగ వేదిక నుంచి విక్రమ్1 ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగానికి అవసరమైన గగనతల, సముద్ర అనుమతులు ఇప్పటికే లభించినట్లు స్కైరూట్ వెల్లడించింది.

## అధ్యక్ష ఎన్నికల్లో చైనా జోక్యం: ట్రంప్..లేదన్న చైనా



**చైనా,జులై 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోప ణలను చైనా ప్రభుత్వం పూర్తిగా ఖండించింది. 2020 అధ్యక్ష ఎన్ని కల సమయంలో తనను ఓడించడానికి చైనా భారీ డేటా హ్యాకింగ్‌కు పాల్పడిందంటూ ట్రంప్ చేసిన వాదనలు ఆధారం లేనివి, దురుద్దేశపూర్వకమైనవి అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. తాము అమెరికా ఎన్నికల్లో ఎప్పుడు తలదూర్చలేదని, భవిష్యత్‌లోను జోక్యం చేసుకోమని చైనా దౌత్య కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. తప్పుడు ఆరోపణలతో అమెరికా చైనాను అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. వారి దేశంలో జరిగే ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఆసక్తి ఏమాత్రం లేదని చైనా స్పష్టం చేసింది. అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో డ్రాగన్ దేశం చైనా జోక్యం చేసుకున్నట్లు డోనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు 2020 దేశాధ్యక్ష ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకున్నదని, అమెరికా ఓటింగ్ విధానం తీవ్ర ప్రభావానికి గురైందని, అయితే ఓటర్లను మార్చిన అంశంపై మాత్రం ఆయన క్లారిటీ ఇవ్వలేదు. ఎన్నికల ఫలితాలను కూడా మార్చి నట్లు ట్రంప్ నేరుగా పేర్కొనలేదు. వైట్‌హౌజ్ నుంచి ఆయన మాట్లాడుతూ ఓటింగ్ ఫ్రాడ్ జరిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ దానికి సంబంధించిన ఆధా రాలను మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. 2020 దేశాధ్యక్ష ఎన్నికల్లో జరిగిన హోరాహోరీ పోరులో జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓటమి పాలయ్యారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్, బ్యాలెట్ కౌంటింగ్ వ్యవస్థల్లో అక్రమాలు జరిగినట్లు వైట్‌హౌజ్ సుమారు నాలుగు సెక్షన్ల డాక్యుమెంట్లను రిలీజ్ చేసింది. అమెరికా ఓటరు డేటాను చైనా దుర్వి నియోగం చేసినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇవి పూర్తిగా నిరాధా రమైన ఆరోపణలు అని చైనా ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసింది.

## జాతీయ స్థాయి మహిళా షూటర్ అదృశ్యం

### హౌరా స్టేషన్ సిసిటివిలో చివరిసారిగా కనిపించిన 15 యేళ్ల బాలిక కోసం గాలింపు




**కోల్‌కతా,జులై 17:** పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల జాతీయ స్థాయి షూటర్ అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. హౌరాకు చెందిన దమయంతి సేన్ అనే బాలిక గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత కనిపించకుండా పోవడంతో పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. జాతీయ జట్టు ట్రయల్స్‌కు ఎంపికైన దమయంతి రాష్ట్ర షూటింగ్ వర్గాల్లో ప్రతిభావంతురాలిగా గుర్తింపు పొందింది. హౌరాలోని ఉమాచరణ్ భట్టాచార్జీ లేన్‌లో నివసిస్తున్న దమయంతి గురువారం మధ్యాహ్నం ఇంటికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లింది. అయితే చాలా సేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్నేహి తులు, షూటింగ్ సహచరులు, బంధువుల వద్ద ఆరా తీశారు. ఎలాం టి సమాచారం లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు.పోలీసుల దర్యాప్తులో భాగంగా హౌరా రైల్వే స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, గురువారం ఆమె నాలుగో, ఐదో ప్లాట్‌ఫారమ్‌ల మధ్య సంచరిస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. ప్రస్తుతం అదే ఆమె చివరిసారిగా కనిపించిన నిర్ధారిత ఆనవాళ్లుగా అధికారులు పేర్కొన్నారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఆమె ఆ తర్వాత ఎటు వెళ్లిందనే అంశంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దమయంతి తల్లి సోషల్ మీడియాలో చేసిన పోస్టులో, 'ఈ రోజు ఉదయం 10 గంటల సమయంలో హౌరా రైల్వే స్టేషన్‌లోని 4, 5వ ప్లాట్‌ఫారమ్‌ల వద్ద నా కుమార్తె దమయంతి సేన్ చివరిసారిగా కనిపించింది. అప్పటి నుంచి ఆమె ఆచూకీ తెలియడం లేదు. ఆమె గులాబీ రంగు హాఫ్ టీషర్ట్, హాఫ్ ప్యాంట్ ధరించి ఉంది. ఆమె గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా కనిపించినా వెంటనే క్రింద ఇచ్చిన ఫోన్ నంబర్‌కు సమాచారం అందించండి'అని విజ్ఞప్తి చేశారు.

## నదుల అనుసంధానంతో ఉనికిని కోల్పోతున్నాం: గిరిజనుల తీవ్ర నిరసన

**భోపాల్,జులై 17:** గిరిజన ప్రజలు ముఖ్యంగా మహిళలు గత కొన్ని రోజులుగా వినూత్నంగా నిరసన చేస్తున్నారు. దేశంలోని తొలి నదుల అనుసంధాన ప్రాజెక్ట్ వల్ల తమ ఉనికి కోల్పోతున్నట్లు ఆందోళన చెందుతున్నారు. మెడకు ఉరితాళ్లు తగిలించుకోవడంతో పాటు చితిపై పడుకుని, నడుం లోతు నీటిలో నిల్చొని నిరసన తెలుపు తున్నారు. తమ సమస్యలు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశంలోని తొలి నదుల అనుసంధాన కార్యక్రమం ఊపందుకున్నది. రూ.44,605కోట్ల వ్యయంతో కెన్‌బెట్వా నదీ అనుసంధాన ప్రాజెక్ట్ చేపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాకుచెందిన గిరిజనులు ఈ ప్రాజెక్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వ్యవసాయ భూములు, అడవులు, నీటి వనరులు, జీవనోపాధి, సాంస్కృతిక గుర్తింపును తాము కోల్పోతున్నట్లు ఆందోళన చెందు తున్నారు. పూర్తి నష్టపరిహారం చెల్లించకుండా తమ భూములను స్వాధీనం చేసుకున్నారని, ఆందోళన చేస్తున్న తమపై తప్పుడు కేసులు పెడుతున్నారని, పలుకుటుంబాలను అధికారిక పునరావాస జాబితాల నుంచి మినహాయించినట్లు ఆరోపించారు. మరోవైపు భూములు కోల్పో వడం, పునరావాసం, నష్ట పరిహారం వంటి డిమాండ్ల కోసం జై కిసాన్ ఆర్గనైజేషన్ నాయకుడు అమిత్ భట్నాగర్ నేతృత్వంలో ఈప్రాంత గిరిజనులు గత కొన్ని రోజులుగా వినూత్నం గా నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాంత గిరిజనుల ఆందోళనలు, నిరసనలకు ప్రతిపక్ష పార్టీలు తమ మద్దతు తెలిపాయి. అయితే గిరిజనుల ఆరోపణలను అధికారులు ఖండిస్తున్నారు. అలాగే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు, వారి డిమాండ్లు నెరవేర్చేం దుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.





## ఇరాన్‌పై భారీగా అమెరికా బాంబుదాడులు

### చాబహార్ టవర్ ధ్వంసం, ముగ్గురు మృతి

**టెహ్రాన్, జులై 17:** ఇరాన్‌లోని పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకొని అమెరికా ఆరో రోజు రాత్రి దాడులు చేసింది. దీంతో పలు నగరాల్లో కీలక మార్గాలు దాదాపు మూసుకుపోయాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలో దీవులు, నగరాలపై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. అహ్వాజ్, ఖేష్మ్, దాష్తి, సిరిక్, బందర్ ఈ లెంగేలో భారీగా పేలుళ్లు వినిపించాయి. బందర్ ఈ ఖమీర్‌లో రెండు వంతెనలు ధ్వంసమయ్యాయి. బందర్ అబ్బాస్‌లో పేలుళ్లు వినిపించాయి. హర్మూజ్ ప్రావిన్స్‌లో రోడ్డు రైల్వే నెట్‌వర్క్‌ను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఇక ఇరాన్ షహర్‌లో ఎయిర్‌పోర్టుపై దాడి చేసింది. దీంతో నగరంలో విద్యుత్తు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది. ఇక్ కిష్ ద్వీపంలో దాడులతో అక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అమెరికా దాడుల్లో ముగ్గురు చనిపోయినట్లు ఇరాన్ వెల్లడించింది. చాబహార్‌లోని మారిటైమ్ కంట్రోల్ టవర్‌పై మూడోసారి అమెరికా దాడి చేసింది. మరోవైపు తాజా విడత దాడులు ముగిశాయని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈదాడుల్లో ఫైటర్‌జెట్లు, డ్రోన్లు, యుద్ధనౌకలను వినియోగించినట్లు వెల్లడించింది. రక్షణ, లాజిస్టిక్స్,నిఘా, మారిటైమ్ సామర్థ్యాలను తాము దెబ్బతీసినట్లు తెలిపింది. ప్రస్తుతం పశ్చి మాసియాలో దాదాపు 50,000 అమెరికా మిలిటరీ సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పింది. మరోవైపు అమెరికా దాడులకు ప్రతిస్పందనగా ఖతార్,బహ్రెయిన్‌పైఇరాన్‌క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

**కుప్పకూలిన చాబహార్ టవర్**

అమెరికా దళాలు పదేపదే దాడులు చేయడంతో చాబహార్ రేవు తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ ఉన్న మారిటైమ్ వాచ్‌టవర్‌పై మూడుసార్లు దాడులు చేయడంతో అది కుప్పకూలింది. దీనికి సంబంధించిన ఫొటోను అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. భారత్‌నుంచి అఫ్ఘానిస్థాన్, మధ్య ఆసియా దేశాలకు ఈ పోర్టు మార్గం అత్యంత కీలకమైనది.

## 24గంటల్లో హర్మూజ్‌ను దాటింది మూడు నౌకలే!



**టెహ్రాన్, జులై 17:** అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. దీంతో హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 24 గంటల వ్యవధిలో ఈ మార్గం నుంచి కేవలం మూడు నౌకలే ప్రయాణించాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బుధవారం 11నౌకలు హర్మూజ్‌ను దాటగా, గురువారం ఆ సంఖ్య మూడుకు పడిపోయినట్లు షిప్పింగ్ డేటా వెల్లడించింది. ఇరాన్ సంబంధిత నౌకలపై అమెరికా దిగ్బంధనం, వరుస దాడుల నేపథ్యంలో చాలా నౌకలు తమ ప్రయాణాన్ని నిలిపి వేసుకుంటున్నాయని తెలిపింది. కొన్ని నౌకలు హర్మూజ్ నుంచి యూటర్న్ తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నాయని పేర్కొంది. కాగా మిరాన్ అనే ఇంధన్ ట్యాంకర్, ఎల్పీజీని మోసుకొస్తున్న నోరిటీ అనే నౌక ఇరాన్ నిర్దేశించిన మార్గంలో హర్మూజ్‌ను దాటినట్లు షిప్ ట్రాకింగ్ సంస్థ కెప్లెర్ వెల్లడించింది. అయితే, గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద అమెరికా వాటిని అడ్డుకున్నట్లు పేర్కొంది. ఇక, ఇరాక్ ఇంధనంతో వెళ్తోన్న మరో నౌక కూడా గల్ఫ్ నుంచి వెనక్కి మళ్లినట్లు తెలుస్తోంది.

**మరో నౌకపై దాడి:** ఇదిలా ఉండగా ఒమన్ తీరానికి 19 నాటికల్ మైళ్ల దూరంలో ఓ ట్యాంకర్‌పై దాడి జరిగినట్లు యుకె మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఏజెన్సీ వెల్లడించింది. గుర్తుతెలియని క్షిపణి.. నౌకను తాకినట్లు పేర్కొంది. అయితే, ఆ ట్యాంకర్ వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ ఘటనలో నౌకలోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా భీకరంగానే విరుచుకుపడుతోంది. జోర్డాన్‌లో అమెరికా యుద్ధ విమానాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జిసి వెల్లడించింది. ఉత్తర ఇరాక్‌లోని కుర్దిష్ అసమ్మతి గ్రూప్‌పై టెహ్రాన్ దాడి చేసింది. ఈ ఘటనలో 9 మంది మరణించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# సంక్షిప్త వార్తలు

## తక్కువ కరెంటు వినియోగించండి: ప్రజలకు ఇరాన్ వినతి



**టెహ్రాన్, జులై 17:** పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. అమెరికా-ఇరాన్ పరస్పరదాడులతో ఆ ప్రాంతం భగ్గుమంటోంది. తాజాగా ఇరాన్ చేసిన ప్రకటన అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. తమ విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ ధ్రువీకరించింది. విద్యుత్ తక్కువగా వాడాలని దేశ పౌరులను కోరింది. ఈ మేరకు ఆ దేశ విద్యుత్ శాఖ వెల్లడించింది. ఇరుదేశాల మధ్య ఇటీవల మరో సారి ఉద్రిక్తతలు చెలరేగిన తర్వాత విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ అంగీకరించడం ఇదే తొలిసారి. ముఖ్యంగా దాడుల తీవ్రత అధికంగా ఉన్న దక్షిణప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వం కోరింది.

## దేశంలో సత్వరమే ప్లాస్టిక్ నోట్ల కరెన్సీ: ఆర్బీఐ

**ముంబయి,జులై 17:** దేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టే దిశగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కసరత్తు చేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభించి, 2027 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. తొలి దశలో భాగంగా రూ.10, రూ.20 వంటి తక్కువ ముఖ విలువ కలిగిన నోట్లతో ఈ ప్రయోగాన్ని ప్రారంభించాలని ఆర్బీఐ యోచిస్తోంది. ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేయకుండానే, దశలవారీగా ఈ కొత్త పాలిమర్ నోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## కేదార్‌నాథ్‌యాత్రలో భారీ వర్షాలు, విరిగిపడిన కొండచరియలు



**రుద్రప్రయాగ్,జులై 17:** కుండపోత వర్షాల కారణంగా కేదార్‌నాథ్ పాదయాత్ర మార్గంలో గౌరీకుండ్‌కు వెళ్లే దారిలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా అధికారులు కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం శిథిలాలను తొలగించే పనులు అధికారులు చేపట్టారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి, ప్రయాణ మార్గం సురక్షితమని తెలిపిన తరువాతే యాత్ర ప్రారంభమవుతుంది. పనులు పూర్తయ్యేవరకు యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ అధికారి రాజ్వార్ సూచించారు.

## నీట్ పేపర్ లీక్ కేసు: సిబిఐకి ఢిల్లీ కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 17:** నీట్ యుజి పేపర్ లీక్ కేసులో అరెస్టయిన దినేష్ బివాల్, వికాస్ బివాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై స్పందన తెలియజేయాలని రౌస్అవెన్యూ కోర్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)ని కోరింది. ఈ అంశంపై సమాధానం, వాదనల కోసం విచారణ జులై 23కి వేసింది. ప్రత్యేక సిబిఐ న్యాయమూర్తి అజయ్ గుప్తా సిబిఐకి నోటీసు జారీ చేసి వారి స్పందనను కోరారు. నిందితుల తరపున న్యాయవాది ఎ.పి. సింగ్ హాజరుకాగా, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీతూసింగ్ నోటీసును స్వీకరించి, సమాధానం దాఖలు చేయడానికి సమయం కోరారు. దీంతో వారం రోజుల సమయమిచ్చింది.

## పట్టాలు దాటుతున్న స్కూల్‌వ్యాన్‌ను ఢీకొన్న రైలు: ముగ్గురు మృతి



**కోల్‌కతా,జులై 17:** రైల్వే క్రాసింగ్ వద్ద గేటు వేయకపోవడంతో స్కూల్ వ్యాన్ పట్టాలు దాటేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు దానిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులతో సహా ముగ్గురు మరణించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో కర్ణసుబర్ణ రైల్వే స్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ వద్ద గోవిందాపూర్ రైల్ గేటు తెరిచి ఉన్నది. 10మంది పిల్లలతో వెళ్తున్న బెర్హాంపూర్‌లోని స్కూల్‌వ్యాన్ రైలు పట్టాలను దా టేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన లోకల్ రైలు దానిని ఢీకొట్టింది.

# మెస్సీ మ్యాజిక్ ఫైనల్లోనూ కొనసాగేనా?

## చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతున్న అర్జెంటీనా * వరుసగా రెండో కప్‌తో చరిత్ర సృష్టించే దిశగా మెస్సీ సేన




**అట్లాంటా, జులై 17:** సాకర్ వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతోంది. వరుసగా రెండో కప్ అందుకోవడంపై దృష్టి సారించింది. ఫైనల్లో యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తో తలపడనుంది. ఫైనల్లోనూ నెగ్గి చరిత్ర సాధించాలని మెస్సీ సేన పట్టుదలతో ఉంది. అట్లాంటా వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్లోనూ ఇంగ్లాండ్‌ను చివరి నిమిషాల గోల్స్‌తో అర్జెంటీనా చిత్తుచేసింది. బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు సార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించే దిశగా అర్జెంటీనా ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్లో మెస్సీని ఆపడంపైనే ప్రత్యర్థి జట్లు దృష్టి పెట్టగా, అర్జెంటీనా ఇదే అవకాశంగా మల్చుకుని గెలుపొందింది. వరుసగా రెండో ఫైనల్ సమరానికి సిద్ధమైంది.

**ఇంగ్లాండ్ ఆధిక్యం చాటినా..**

ఫుట్‌బాల్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన సెమీఫైనల్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో తొలిఅర్ధభాగం గోల్ లెస్‌గా ముగిసింది. 55వ నిమిషంలో ఆంథోని గోర్డాన్ ఇంగ్లాండ్‌కు మెరుపు గోల్ అందించి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. మ్యాచ్ చివరి దశకు వచ్చే వరకు కూడా అర్జెంటీనా గోల్స్ సమం చేయడంలో విఫలమవడంతో అందరూ ఇంగ్లాండ్ గెలుస్తుందని భావించారు. ఇంగ్లాండ్ శిబిరంలో సంబరాలు కూడా మొదలయ్యాయి. 1966 తర్వాత తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరువవ్వాలని ఇంగ్లాండ్ ప్లేయర్లు కూడా అతివిశ్వాసానికి పోయారు.

**కొంపముంచిన అతి**

గోల్ కొట్టిన తర్వాత ఇంగ్లాండ్ చేసిన వ్యూహాత్మక తప్పిదమే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. రెండో గోల్ కోసం ప్రయత్నించి అర్జెంటీనాను కోలుకోలేని దెబ్బ తీయాల్సింది పోయి, ఇంగ్లాండ్ ఆటగాళ్లు డిఫెన్స్‌తో కాలయాపన చేయాలని చూశారు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్‌ను ముగించాలనే అతి జాగ్రత్తతో ఇంగ్లాండ్ ఆట బెడిసికొట్టింది. ఇక్కడే మరోసారి డిఫెండింగ్ ఛాంపియన్ అద్భుతం చేసింది.

**మెస్సీ మ్యాజిక్, మెరుపు గోల్స్**

గత మ్యాచ్‌ల్లోలాగే చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగింది. మెస్సీతో పాటు కోచ్ థామస్ టుచెల్ పన్నిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి. గోల్ వెనుకబడినప్పటికీ అర్జెంటీనా తమ ఆట తీరును మార్చలేదు. మైదానంలో తన ఆలోచనలు, వ్యూహాలతో మ్యాచ్‌ను శాసించగలనని మెస్సీ మరోసారి నిరూపించాడు. మెస్సీని గోల్స్ చేయకుండా ఆపగలిగింది కానీ, అతను మ్యాచ్‌ను నడిపించకుండా ఇంగ్లాండ్ అడ్డుకోలేక పోయింది. 85వ నిమిషంలో మెస్సీ ప్లానింగ్‌తో ఎంజో ఫెర్నాండెజ్ గోల్ చేశాడు. ఇక ఇంజ్యూరి టైమ్‌లో మెస్సీ మరో మ్యాజిక్ పాస్‌తో ఇంగ్లాండ్ డిఫెన్స్‌ను గందరగోళంలో పడేస్తూ వచ్చిన ఆ బంతిని లౌటారో మార్టినెజ్ గోల్‌గా మలిచాడు. మెస్సీ గత రెండు మ్యాచ్‌లలో స్వయంగా గోల్ చేయలేకపోయినా, సహచరులకు అసిస్ట్‌లు అందించి మ్యాచ్ డిసైడర్‌గా నిలిచాడు. అర్జెంటీనా కేవలం లియోనెల్ మెస్సీపైనే ఆధారపడే జట్టు కాదని... ఫెర్నాండెజ్, మార్టినెజ్, అల్వారెజ్ వంటి యువ ఆటగాళ్లతో కూడిన ఛాంపియన్ల సైన్యమని గత మ్యాచ్‌తో స్పష్టమైంది.

**ఛాంపియన్ టీమ్**

ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ తన స్థాయికి తగ్గ ఆటతీరుతో చెలరేగుతూ ఫైనల్ వరకు వచ్చింది. చాలా మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్లు ఆధిక్యం చాటినా చివరి క్షణాల్లో సరికొత్త ఛాంపియన్ ఆటతీరుతో గెలుస్తూ వస్తోంది. రౌండ్32లో కేప్ వెర్డే, ఆతర్వాత ఈజిప్ట్, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్ జట్లు అర్జెంటీనాను గట్టిగానే ఢీకొట్టాయి. కాని ఒత్తిడిని ఎలా జయించాలో తెలిసిన అర్జెంటీనా ప్రతిసారీ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే పునరావృతమవుతే మాత్రం అర్జెంటీనాకు రెండో కప్ ఖాయం.





# జపాన్ ఓపెన్ సెమీస్‌లో సింధు

## ఈసీజన్‌లో మూడో సెమీస్ * ప్రత్యర్థి వాకోవర్

**టోక్యో, జులై 17:** భారత ఏస్ షట్లర్ పీవీ సింధూ... జపాన్ ఓపెన్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ స్టార్ ప్లేయర్ నొజోమి ఒకుహారతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. అయితే గాయంతో కుహార వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో తొలిసారి జపాన్ ఓపెన్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో సింధుకు ఇది మూడో సెమీఫైనల్. దీనికి ముందు మలేషియా సూపర్100, ఆస్ట్రేలియా సూపర్ 500 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీల్లో సెమీస్ వరకు వెళ్లింది. కాగా 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత మళ్లీ మూడేళ్లకు సూపర్ 750 ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీఫైనల్ చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ అయిన సింధూ... సెమీఫైనల్లో చైనాకు చెందిన చెన్ యుఫెతో తలపడనుంది. సింధూ, యు ఫై ముఖాముఖిలో 6-8 తో ఉంది. సెమీఫైనల్లో యు ఫైపై గెలుపొందితే జపాన్ ఓపెన్ లో ఫైనల్ చేరిన తొలి భారత షట్లర్‌గా సింధూ నిలవనుంది. కాగా భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీకి ప్రి క్వార్టర్ ఫైనల్లో చుక్కెదురైంది. ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ 20-22, 17-21తోవరుస గేమ్‌ల్లో చైనా జోడీ చేతిలో పరాజయం పొందింది.

# విండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత



**బార్బడోస్, జులై 17:** వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ సర్ గ్యారీ సోబర్స్(89) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బార్బడోస్‌లోని తన స్వగృహంలో మృతిచెందారు. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా, అత్యంత ప్రతిభావంతుడైన క్రికెటర్‌గా సోబర్స్ పేరు గాంచారు. ఎడమచేతి వాటం పేస్‌తో పాటు ఆర్థడాక్స్, రిస్ట్‌స్పిన్ బౌలింగ్ కూడా సోబర్స్ చేయగలరు. 16వ ఏట ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించిన సోబర్స్.. 1954 నుండి 1974 మధ్య వెస్టిండీస్ తరఫున 93 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 57.78 సగటుతో 8032 పరుగులు సాధించారు. అలాగే 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టారు. 1958లో పాకిస్థాన్‌పై 365 పరుగులు చేశాడు. ఈ రికార్డును 1994లో బ్రియాన్ లారా అధిగమించాడు. కౌంటీల్లో మాల్కం నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ ఇచ్చే అత్యున్నత వార్షిక పురస్కారం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అవార్డు ఆయన గౌరవార్థం పెట్టబడింది. ఈ పురస్కారం అన్ని ఫార్మాట్లలో పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడిని అందజేస్తారు. సోబర్స్ మృతి పట్ల ఐసీసీ, బీసీసీఐతో పాటు పలువురు క్రికెటర్లు సంతాపం తెలిపారు.

# రోహిత్ రిటైర్మెంట్ పక్కానా?



**లండన్, జులై 17:** ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగే మూడో వన్డేనే హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు చివరి మ్యాచ్ కానుందని, అతని రిటైర్మెంట్ పక్కా అన్న వార్తలు మీడియాలో షికారు చేస్తున్నాయి. రోహిత్ రిటైర్మెంట్ సందర్భాన్ని [illegible] వీక్షించేందుకు అతని తల్లిదండ్రులు గురునాథ్ శర్మ, తల్లి పూర్ణిమ శర్మ లండన్‌కు చేరుకున్నారని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయంపై రోహిత్‌కు ముందే అవగాహన ఉందని, అందుకే తన ఫేర్‌వెల్ మ్యాచ్ సమయంలో కుటుంబ సభ్యులు స్టేడియంలో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ రోహిత్ కెరీర్‌లో ఈ పరిణామం అత్యంత భావోద్వేగం తో ఉండడం ఖాయం.

2027 వన్డే ప్రపంచ కప్ దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికలను పరిగణనలోకి ఉంచుకొని, ఇంగ్లాండ్ పర్యటన తర్వాత వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌ను ఎంపిక చేయకూడదని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రోహిత్‌కు మేనేజ్‌మెంట్ ఇప్పటికే వివరించిందని సమాచారం. 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ లో తన పేరు లేదని, ఆ టోర్నీ కోసం యువ క్రికెటర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిస్తోంది. అయితే దీనిపై అటు బీసీసీఐ నుంచి కానీ, ఇటు రోహిత్ శర్మ నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఈ ప్రచారాలకు లార్డ్స్‌లో ఆదివారం జరిగే మూడో

# విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టిన జో రూట్

**కార్డిఫ్, జులై 17:** రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన జో రూట్..విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. ఛేజింగ్‌లో అజేయంగా 99 పరుగులతో నిలిచి రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో వన్డే లక్ష్యచేధనలతో జో రూట్ 2వేల పరుగులకు పైగా చేసి.. అత్యధిక సగటు కలిగిన ప్లేయర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని 75 ఇన్నింగ్స్‌ల్లో 102.71 సగటుతో 2876రన్స్ చేయగా..జోరూట్ 47ఇన్నింగ్స్‌ల్లో 91.59 సగటుతో 2473 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ 105 ఇన్నింగ్స్‌ల్లో 6235 రన్స్ సాధించగా, అతని సగటు 89.07. వన్డేల్లోకి తిరిగి వచ్చిన జో రూట్... భారత్‌తో సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. తొలి వన్డేలో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండో వన్డేలోనూ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా అజేయంగా 175 రన్స్ సాధించాడు.

234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో




ఇంగ్లండ్ ఆరంభంలోనే 2 వికెట్లు కోల్పోయినా, రూట్ నిలకడగా బ్యాటింగ్ చేస్తూ హ్యారీ బ్రూక్, సామ్ కరన్, జోస్ బట్లర్, విల్ జాక్స్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఇంగ్లాండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. 45వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో జో రూట్ 99 నాటౌట్‌గా నిలిచిపోయాడు. వన్డే చరిత్రలో 99 నాటౌట్‌తో అజేయంగా నిలిచిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. అలాగే భారత్‌పై 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన మూడో ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలిచాడు.




# రూ.7764 కోట్లతో లాభాల్లో జియో జోష్

**ముంబయి, జులై 17:** ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలిత్రైమాసికంలో రూ.20,946 కోట్ల నికరలాభం ఆర్జించింది. గతఏడాది 26,994కోట్లతో పోలిస్తే నికరలాభం 22శాతం తగ్గింది. గత ఏడాది తొలి ప్రత్రైమాసికంలో ఏసియన్‌పెయింట్స్‌లో రూ.8924కోట్లు రిలయన్స్ తన వాటాలు విక్రయించడంవల్ల వన్‌టైమ్ లబ్ధికింద లాభంలో వృద్ధిని చూపింది. ఆయిల్‌టు కెమికల్స్, రిటైల్, డిజిటల్ వ్యాపారాలు రాణించడంతో మెరుగైన ఫలితాలు కంపెనీ ప్రకటించింది. కంపెనీ రాబడులు 25శాతం వృద్ధిచెంది రూ.2.48 లక్షలకోట్లునుంచి 3.11లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ డిజిటల్ విబాగం జియో ఈసారి భారీ లాభాలునమోదుచేసింది. గతఏడాదితోపోలిస్తే 9శాతం వృద్ధితో రూ.7764 కోట్లు ఆర్జించింది. 12శాతం వృద్ధితో రూ.39,173 కోట్లు రాబడులు సాధించింది. సమీక్షా త్రైమాసికంలో ప్రతి కస్టమరునుంచి సగటు ఆదాయం రూ.215.6కి పెరిగితే సగటు డేటా వినియోగం నెలకు 43.7 జిబికి చేరిందని కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలోనే కంపెనీ 89 లక్షలమంది కొత్త చందాదారులను చేర్చుకోగలిగింది. జియో ఫైనాన్షియల్స్ షేర్లు ఇంట్రాడేలో ఆరుశాతంపెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, జులై 17:** మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ శుక్రవారం దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లు నమోదవడంతో పాటు టెక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం మార్కెట్లకు ఊతమిచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికఫలితాలపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా భారీ షేర్లలో కొనుగోళ్లను పెంచాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగియడం వల్ల లాభాలు ప్రధానంగా లార్జ్‌క్యాప్ షేర్లకే పరిమితమైనట్లు స్పష్టమైంది. ఎస్‌అండ్‌పీ బీఎస్‌ఈ సెన్సెక్స్ 964.58పాయింట్లు పెరిగి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 261.55పాయింట్లు ఎగసి 24,334.30వద్ద స్థిరపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 2.52 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.55 శాతం లాభపడి నిఫ్టీ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. విస్తృత మార్కెట్ బలహీనమేబీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.19 శాతం క్షీణించింది. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం పడిపోయాయి. బీఎస్‌ఈలో 1,722 షేర్లు లాభపడగా, 2,500 షేర్లు నష్టపోయాయి. 193 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. రూపాయి, బంగారం, ముడి చమురువిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి రేటున్న రూపాయి విలువ గత ముగింపు 96.4200తో పోలిస్తే 96.2800 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.24 శాతం పెరిగి రూ.1,40,687 వద్దకు చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.66 డాలర్లు (1.97 శాతం) పెరిగి 85.89 డాలర్లకు చేరుకుంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు 6.55 శాతం ఎగిసింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.99 శాతం లాభపడింది. తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.830 కోట్లకు పెరిగింది. టెక్ మహీంద్రా 3.96 శాతం ఎగసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ స్థిరమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. విప్రో షేరు 1.04 శాతం పడిపోయింది. కంపెనీ నికర లాభం 4.69 శాతం తగ్గి రూ.3,356.3 కోట్లుగా నమోదైంది.

అమల్ షేరు బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. సియట్ షేరు 7.28 శాతం క్షీణించింది. వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ షేరు 6.68 శాతం పడిపోయింది. ఇండోబెల్ ఇన్సులేషన్స్ షేరు 14.82 శాతం ఎగిసింది. సుందరం బ్రేక్ లైనింగ్స్ నుంచి మొత్తం రూ.14.75 కోట్ల విలువైన నాలుగు దేశీయ ఆర్డర్లు పొందినట్లు కంపెనీ వెల్లడించింది. పాలీక్యాబ్ ఇండియా షేరు 3.99 శాతం క్షీణించింది. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు తొలి రోజే మంచి స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 4:36 గంటల నాటికి ఎన్‌ఎస్‌ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35 లక్షల షేర్లకు గాను 92.02 లక్షల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 1.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగియనుంది. ఒక్కో షేరు ధర బ్యాండ్‌ను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.


# రూ.12వేల కోట్ల నిధుల సమీకరణకు ఎన్టీపీసీ



**న్యూఢిల్లీ, జులై 17:** ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ రూ.12వేల కోట్ల వరకు నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనను ఈ నెల 24న జరిగే బోర్డు సమావేశంలో పరిశీలించనుంది. ఈ మేరకు సంస్థ స్టాక్ ఎక్స్చేంజ్‌లకు సమాచారం అందించింది. జూన్ 30 ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను కూడా ఆడిట్ కమిటీ సమీక్ష అనంతరం ఇదే సమావేశంలో బోర్డు ఆమోదించనుంది. నిధుల సమీకరణలో భాగంగా భద్రత కలిగిన లేదా భద్రతలేని, రిడీమ్ చేయగల, పన్ను విధించే లేదా పన్ను మినహాయింపు కలిగిన, క్యుములేటివ్ లేదా నాన్‌క్యుములేటివ్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయాలని సంస్థ ప్రతిపాదించింది. మొత్తం సమీకరణ పరిమితి రూ.12వేల కోట్ల వరకు ఉండనుంది. ఈ ప్రతిపాదనకు కంపెనీ రానున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదం అవసరమని ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉన్న ఎన్టీపీసీ ప్రస్తుతం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారీ పెట్టుబడులు పెడుతున్నందున మూలధన అవసరాలకోసం ఈ నిధుల సమీకరణ చేపడుతోంది.

ఈ ఏడాది ప్రారంభంలో, విద్యుత్ గ్రిడ్‌కు మరింత సౌలభ్యం కల్పించేందుకు కేవలం 25 శాతం లోడ్‌తో కూడా పనిచేసే సబ్‌క్రిటికల్ బొగ్గు ఆధారిత విద్యుత్ యూనిట్లను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. జలవిద్యుత్, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ సామర్థ్యం తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రిడ్ సమతుల్యత బాధ్యత ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపైనే ఉందని కంపెనీ పేర్కొంది. ఎన్టీపీసీకి చెందిన మొత్తం థర్మల్ విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో కూడా కనిష్ఠంగా 55 శాతం లోడ్‌తో పనిచేసే సాంకేతిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, గత మే నెలలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.ఐదువేల కోట్ల వరకు ఎన్‌సీడీల ద్వారా నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది.

డేటా సెంటర్స్‌తో కలిసి సంయుక్త సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నాలుగో త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 15.5 శాతం తగ్గి రూ.197 కోట్లకు చేరగా, ఆదాయం మాత్రం 46.7 శాతం పెరిగి రూ.912.6 కోట్లకు చేరింది. ఇక నిధుల సమీకరణ ప్రతిపాదన ప్రకటనకు ముందు, ఎన్టీపీసీ షేరు ఎన్‌ఎస్‌ఈలో 0.16 శాతం క్షీణించి రూ.341.90 వద్ద ముగిసింది.




# ఫెడరల్ బ్యాంకు లాభాలు రూ.1177 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికరలాభాన్ని పెంచుకోవడంతో బ్యాంక్ భవిష్యత్ రుణ వృద్ధి, నికర వడ్డీ మార్జిను, ప్రొవిజనింగ్ ధోరణి, యాజమాన్యం ఇచ్చిన మార్గదర్శకత్వంపై పెట్టుబడిదారులు దృష్టిసారించారు. ఎన్‌ఎస్‌ఈలో ఫెడరల్ బ్యాంక్ షేరుధర రూ.326.60 వద్ద గత ముగింపుతో పోలిస్తే దాదాపు 5 శాతం పెరిగి రూ.341.50 వద్ద ట్రేడైంది. జూన్ త్రైమాసికంలో ఫెడరల్ బ్యాంక్ రూ.1,177 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.862 కోట్లతో పోలిస్తే ఇది 36.6 శాతం వృద్ధి. ఎన్ఐఐ అంచనాలను మించిబ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 26.1 శాతం పెరిగి 2,946 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,337 కోట్లు. మార్కెట్ అంచనా రూ.2,851 కోట్లు కాగా, బ్యాంక్ దానిని అధిగమించింది. ప్రొవిజన్లు తగ్గింపు బ్యాంక్ ప్రొవిజన్లను గత ఏడాది రూ.400 కోట్ల నుంచి రూ.317 కోట్లకు తగ్గించింది. మరోవైపు పన్ను వ్యయం రూ.294.4 కోట్ల నుంచి రూ.402.7 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.62 శాతం నుంచి 1.52 శాతానికి తగ్గింది. నెట్ ఎన్‌పీఏ నిష్పత్తి 0.20 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ల తగ్గింపు, ఎన్‌పీఏ నిష్పత్తుల మెరుగుదల బ్యాంక్ రుణ బుక్ నాణ్యత బలపడుతున్నట్లు సూచిస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫెడరల్ బ్యాంక్ షేర్లు గత 12 నెలల్లో 61 శాతానికి పైగా లాభపడ్డాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 28 శాతానికి పైగా పెరిగాయి.


# ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసిక లాభం 26.6 పెరుగుదల




**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికర లాభం 26.6 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.200 కోట్లుగా ఉంది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,654 కోట్లకు చేరుకుంది. నిర్వహణలాభాలు 31.3శాతం పెరిగి రూ.923 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.703 కోట్లుగా నమోదైంది. బ్యాంక్ ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన రూ.442 కోట్ల నుంచి రూ.599 కోట్లకు పెరిగాయి.

త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే గత త్రైమాసికంలోని రూ.678 కోట్లతో పోలిస్తే తగ్గాయి. ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పిఎ గత త్రైమాసికంలోని 1.45 శాతం నుంచి 1.30 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 0.39 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మాత్రం 4.41 శాతం నుంచి 4.13 శాతానికి తగ్గింది. అంటే 28 బేసిస్ పాయింట్లు క్షీణించింది. బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా రూ.10వేల కోట్ల వరకు నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది. అలాగే మొత్తం రుణ పరిమితిని రూ.40,000 కోట్ల వరకు పెంచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రతినిధులకు బోర్డులో స్థానంఎమిరేట్స్ ఎన్‌బీడీ కొనుగోలు ప్రక్రియ తర్వాత ఎన్బీడీ ప్రతినిధులను బ్యాంక్ బోర్డులో నియమించాలని ప్రతిపాదించింది. ఇందులో సూర్యనారాయణన్ సుబ్రహ్మణియన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా, షేన్ కీత్ నెల్సన్, పాట్రిక్ జాన్ సుల్లివన్‌లను నాన్‌ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమించనున్నట్లు వెల్లడించింది.




# పూనావాలా ఫిన్‌కార్ప్ నికరలాభం రూ.308 కోట్లు

**ముంబై, జులై 17:** పూనావాలా ఫిన్‌కార్ప్ తొలి త్రైమాసికం ఆదాయంలో బలమైన వృద్ధి, మార్జిన్ల మెరుగుదల, ఆస్తుల నాణ్యత స్థిరంగా కొనసాగడం వల్ల కంపెనీ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరిగింది. రూ.308 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.62.6కోట్లు మాత్రమే. వరుస త్రైమాసిక ప్రాతిపదికన కూడా మార్చి త్రైమాసికంలోని రూ.255 కోట్ల నుంచి లాభం పెరిగింది. కంపెనీ మొత్తం ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 77.8శాతం పెరిగి 2,337 కోట్లకు చేరుకుంది. గతఏడాది ఇదే కాలంలో ఇది 1,314 కోట్లు. 2026 జూన్ 30నాటికి కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 67,054 కోట్లుగా నమోదైంది. నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ వరుస త్రైమాసికంతో పోలిస్తే 10.9 శాతం పెరిగి రూ.1,415 కోట్లకు చేరుకుంది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ కూడా 9.05 శాతం నుంచి 9.10శాతానికి మెరుగుపడింది. ప్రీప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 12.9 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరుకుంది. లాభదాయకత సూచికల్లోనూ కంపెనీ పురోగతి సాధించింది. రిటర్న్ ఆన్ అసెట్స్ గత త్రైమాసికంలోని 1.81 శాతం నుంచి 1.98 శాతానికి పెరగగా, గతఏడాది ఇదేకాలంలో ఇది0.68శాతంగాఉంది. ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.44శాతం నుంచి 1.37 శాతానికి, నెట్ నిరర్థక ఆస్తులు0.74శాతం నుంచి 0.70శాతానికి తగ్గాయి. కంపెనీ రుణ పుస్తకంలో స్టేజ్1 ఆస్తుల వాటా 97.6 శాతానికి పెరిగింది. కంపెనీ సెక్యూర్డ్ అన్‌సెక్యూర్డ్ రుణాల నిష్పత్తి 53:47గా కొనసాగింది. పూనావాలా ఫిన్‌కార్ప్ మూలధన పరంగా కూడా బలమైన స్థితిలో ఉంది. కంపెనీ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.46 శాతం, జూన్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.4,012 కోట్ల లిక్విడిటీబఫర్ ఉంది. రుణాల సమీకరణ వ్యయం 7.72 శాతానికి చేరుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.